కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసి

బుధవారం 11, నవంబర్ 2026 | 16 పేజీలు

నితిన్ నబిన్ రాకతో బీజేపీలో జోష్



2లో

గోదావరిఖనిలోనే మెడికల్ బోర్డు



సింగరేణి కార్మికులకు ఊరట..

కొత్తగూడెం ప్రయాణానికి తెర
అనారోగ్య కార్మికులకు స్థానికంగానే వైద్య పరీక్షలు
ప్రతి నెలా సమావేశాల నిర్వహణకు యాజమాన్యం చర్యలు
రామగుండం, బెల్లంపల్లి కార్మికులకు తప్పనున్న వ్యయప్రయాసలు
మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియకు మరింత చేరువగా సేవలు

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కార్మికుల చిరకాల డిమాండ్ పరిష్కార దిశగా అడుగులు పడుతున్నాయి. వైద్య కారణాలతో విధులు నిర్వహించలేని కార్మికుల కోసం గోదావరిఖని ఏరియా ఆసుపత్రిలో మెడికల్ బోర్డు సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి యాజమాన్యం చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు వైద్య పరీక్షలు, మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ కోసం రామగుండం, బెల్లంపల్లి ప్రాంతాల కార్మికులు కొత్తగూడెం వరకు వెళ్లాల్సి వచ్చేది. తాజా నిర్ణయంతో ఈ ఇబ్బందులకు పరిష్కారం లభించనుంది. స్థానికంగానే వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కలగనుంది. ఆసుపత్రిలో అవసరమైన ప్రయోగశాల కేంద్రాలు, మొలిక సదుపాయాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించారు.

2లో

గోదావరి పుష్కరాల పక్కా ప్రణాళిక రూపొందించాలి



పుష్కరాలు-2027 పనులు ప్రతిరోజు పరిశీలించాలి

క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన శాశ్వత, తాత్కాలిక మొలిక సదుపాయాలను గుర్తించాలి

అన్ని శాఖలు మూడు రోజుల్లోగా నిర్ణీత నమూనాలో పనుల అంచనా ప్రతిపాదనలు సమర్పించాలి..

పార్కింగ్, షటిల్ బస్సులు, స్నాన ఘాట్లు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి..

గోదావరి పుష్కరాల వివిధ శాఖల పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:గోదావరి పుష్కరాలు -2027 ను దృష్టిలో ఉంచుకొని ధర్మపురి, ఇతర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్ల కోసం పక్కా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. 8వ పేజీలో...



జువ్వాడి కృష్ణారావు చౌకబారు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌పై అసత్య ప్రచారం మానుకోవాలి

బీఆర్ఎస్ నాయకుల ఘాటు విమర్శలు

2 లో..

ఢిల్లీ పర్యటన అనుభవాలపై విద్యార్థులతో బండి సంజయ్ ముచ్చట్లు

రాజ్యసభ నుంచి ప్రధాని సంగ్రహాలయం వరకు విద్యార్థులకు మంత్రి ప్రశ్నలు

కష్టపడి చదవండి ఎంపీలుగా ఎదగండి: బండి సంజయ్



2లో

కరీంనగర్, ప్రభాతవార్త : కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను జగిత్యాల జిల్లా మల్యాల చొరస్తాలోని శ్రీ ప్రతిభ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఉదయం కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి ఆలయం వద్ద కలిశారు. ఇటీవల బండి సంజయ్ సహకారంతో ఢిల్లీ, ఆగ్రా పర్యటనకు వెళ్లి వచ్చిన విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో విద్యార్థులకు భోజనం, వసతి, రవాణా సౌకర్యాలను బండి సంజయ్ కల్పించారు. పార్లమెంట్, ప్రధానమంత్రి సంగ్రహాలయం, ఆగ్రాతో పాటు పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పించారు.

నితిన్ నబిన్ రాకతో బీజేపీలో జోష్

కరీంనగర్‌లో లక్ష మందితో మహా పాదయాత్రకు ఏర్పాట్లు

దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించేలా నిర్వహణకు ప్రణాళిక

కోర్ కమిటీ సమావేశంలో బండి సంజయ్ దిశానిర్దేశం

మొదటి పేజి తరువాయి

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి : బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కరీంనగర్ పర్యటన నేపథ్యంలో కమలనాథులు భారీ కార్యక్రమానికి సిద్ధ మవుతున్నారు. ఆయన రాక సందర్భంగా లక్ష మందితో మహా పాదయాత్ర నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మార్చేలా పార్టీ నాయకత్వం కసరత్తు చేస్తోంది.గాంధీ సర్కిల్ నుంచి కమాన్ వరకు పాదయాగ్రాంధీ సర్కిల్, వైశ్య భవన్ నుంచి టవర్ సర్కిల్ మీదుగా కమాన్ వరకు మహా పాదయాత్ర కొనసాగ నుంది. ఇందులో నితిన్ నబిన్, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొననున్నారు. ‘సర్ఫ్ అంశంపై విపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టి, ప్రజలకు వాస్తవాలు వివరించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. మండలాల వారీగా జన సమీకరపాదయాత్ర ఏర్పాట్లపై మంగళ వారం కరీంనగర్‌లోని ఎంపీ కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గ కోర్ కమిటీ సమావేశం నిర్వహించారు. బండి సంజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జన సమీకరణ, ప్రచారం, నిర్వహణ అంశాలపై చర్చించారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి మండలాల వరకు నాయకులు, కార్యకర్తలను సమాయత్తం చేయాలని నిర్ణయించారు.లక్ష మందితో విజయవంతం చేయాలిఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. నితిన్ నబిన్ తొలిసారిగా కరీంనగర్‌కు వస్తున్న నేపథ్యంలో మహా పాదయాత్రను భారీ స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. కాంగ్రెస్, ఇండీ కూటమి పేరుతో విపక్షాలు ‘సర్ఫ్ అంశంపై తప్పుడు ప్రచారం చేస్తూ ఎన్నికల సంఘం ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. రాజ్యాంగ సంస్థలపై ప్రజల్లో అపోహలు సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఈ అంశాలపై ప్రజలకు వాస్తవాలు వివరించేందుకే నితిన్ నబిన్ పర్యటన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కనీసం లక్ష మందిని సమీకరించేలా ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. ప్రసార, సామాజిక మాధ్యమాల ద్వారా కార్యక్రమానికి విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు.సమావేశంలో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అధ్యక్షులు సాయిని మల్లేశం, రెడ్డబోయిన గోపీ, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ, గంగాడి కృష్ణారెడ్డి, కోమల అంజనేయులు, కన్నెబోయిన ఓదేలు, మోహన్ రెడ్డి, బోయినిపల్లి ప్రవీణ్ రావు, గుజ్జ శ్రీను, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, కోహెడ వెంకన్న, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వి.బి.జి.రామ్ జీ మేట్లు శ్రద్ధగా భాధ్యతగా పని చేయాలి

మేళ్ళచెర్వు నవంబర్10,ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోగల వి.బి.జి.రామ్ మేట్లకు శిక్షణా సదస్సు జరిగింది. ఈ శిక్షణా సదస్సులో యం.పి.డి.ఓ. ఖాజా అజ్గర్ అలీ, ఏ.పి.ఓ. కన్నెకంటి శైలజ, యం.పి.ఓ. కుడుముల జగదీష్ కుమార్ మాట్లాడుతూ వి.బి.జి.రామ్ మేట్లు గ్రామాలలో ప్రతినిత్యం శ్రద్ధగా, బాధ్యతగా పనిచేయాలని కోరారు. , కూలీలకు ప్రతి రోజు మూడువందల ఎనిమిది రూపాయలు కూలీ వచ్చే విధంగా పని కొలతలను, పనులను చూపించి కూలీలతో పని చేపించాలని, కూలీల హాజరు వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్లకు గాని, గ్రామ కార్యదర్శులకు గాని అందజేయాలని అన్నారు. వి.బి.జి.రామ్ జీ నిధుల ద్వారా చేయదగిన మూడు వందల డెబై ఐదు రకాల పనులను వివరముగా, సుదీర్ఘముగా వివరించారు. ఈ శిక్షణా సదస్సులో అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, వి.బి.జి. రామ్ జీ సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, అధిక సంఖ్యలో అన్ని గ్రామాల మేట్లు పాల్గొన్నారు.

గోదావరిఖనిలోనే మెడికల్ బోర్డు!

మొదటి పేజి తరువాయి

దూరభారం నుంచి విముక్తి

సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తున్న పలువురు కార్మికులు వయోభారం, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, ఇతర వైద్య కారణాలతో విధులకు హాజరుకాలేని పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఇలాంటి సందర్భాల్లో వైద్య బోర్డు పరీక్షలు కీలకంగా మారుతున్నాయి. వైద్య పరీక్షల్లో నిర్ధారణ ఆధారంగా ఉద్యోగి విధులు నిర్వహించగలరా లేదా అన్నది నిర్ణయిస్తారు. అవసరమైన సందర్భాల్లో మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ చేపడతారు. గతంలో ఈ ప్రక్రియ కోసం కొత్తగూడెం వెళ్లాల్సి రావడంతో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రయాణ ఖర్చులతోపాటు సమయం కూడా వృథా అయ్యేది. ఇప్పుడు గోదావరిఖనిలోనే బోర్డు ఏర్పాటు నిర్ణయంతో ఈ సమస్యకు పరిష్కారం లభించనుంది.

నెలనెలా బోర్డు సమావేశాలు

గోదావరిఖని, కొత్తగూడెం ఏరియా ఆసుపత్రుల్లో ప్రతి నెలా మెడికల్ బోర్డు సమావేశాలు నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు సమాచారం. దీనివల్ల కార్మికులు తమ వైద్య నివేదికలు, సంబంధిత ధ్రువపత్రాలతో స్థానిక ఆసుపత్రిలోనే బోర్డు ముందు హాజరయ్యే అవకాశం ఉంటుంది. గతంలో నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితులకు కూడా కొంతమేర ఉపశమనం లభించనుంది. అయితే సమావేశాల నిర్దిష్ట తేదీలు, దరఖాస్తుల స్వీకరణ, వైద్య పరీక్షల విధానంపై యాజమాన్యం నుంచి స్పష్టమైన మార్గదర్శకాలు వెలువడాల్సి ఉంది.

మౌలిక వసతులపై దృష్టి

మెడికల్ బోర్డు నిర్వహణకు అవసరమైన ప్రయోగశాల సౌకర్యాలు, వైద్య పరికరాలు, ఇతర మౌలిక వసతుల కల్పనపై అధికారులు దృష్టి సారించారు. బోర్డు నిర్వహణలో వైద్య నివేదికల పరిశీలన, సంబంధిత పరీక్షలు, అర్హత నిర్ధారణ కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేసి సేవలను అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది. స్థానిక ఆసుపత్రిలోనే అన్ని పరీక్షలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేస్తే కార్మికులకు మరింత ప్రయోజనం చేకూరనుంది.

వారసత్వ ఉద్యోగాలకూ కీలకం

మెడికల్ ఇన్వాలిడేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత నిబంధనల ప్రకారం అర్హులైన కార్మికుల వారసులకు ఆధారిత ఉద్యోగాల విషయంలో ముందడుగు పడే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో మెడికల్ బోర్డు సేవలు కార్మిక కుటుంబాలకు అత్యంత కీలకంగా మారాయి. బోర్డు సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించడంతోపాటు పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని కార్మికులు కోరుతున్నారు. గోదావరిఖని ఆసుపత్రిలో మెడికల్ బోర్డు సేవలు పూర్తిస్థాయిలో ప్రారంభమైతే రామగుండం, బెల్లంపల్లి ప్రాంతాల సింగరేణి కార్మికులకు వైద్యపరమైన ఇబ్బందులు గణనీయంగా తగ్గనున్నాయి.

జువ్వాడి కృష్ణారావు చౌకబారు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

మొదటి పేజి తరువాయి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్‌పై కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు చేస్తున్న నిరాధార ఆరోపణలను బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తీవ్రంగా ఖండిం చారు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా రాజకీయ ఉనికిని చాటు కునేందుకు ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని హితవు పలికారు.

జువ్వాడి కృష్ణారావు పదేపదే విలేకరుల సమావేశాలు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ప్రజల తీర్పుతో గెలవని ఆయన, తనకు రాజకీయ పదవి దక్కలేదనే అసంతృప్తితోనే కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆరోపించారు.

మున్సిపల్ సిబ్బంది వినియోగంపై అవాస్తవ ప్రచారం

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేదా నివాసంలో వ్యక్తిగత పనుల కోసం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను వినియోగిస్తున్నారన్న ఆరోపణల్లో వాస్తవం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు సమస్యల పరిష్కారం, వైద్య సహాయం కోసం క్యాంపు కార్యాలయానికి వస్తుంటారని, వారికి అవసరమైన సేవలందించడంలో సిబ్బంది సహకరిస్తున్నారని తెలిపారు.

కాంగ్రెస్ హామీలపై సమాధానం చెప్పాలి

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను కప్పిపుచ్చు కునేందుకే ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీల అమలుపై ముందుగా ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

నిధులు, కాంట్రాక్టులపై స్పష్టత ఇవ్వాలి

కోరుట్ల నియోజకవర్గంలో ఎన్‌డీఎఫ్‌సీ, ఈజీఎస్ నిధులతో చేపడుతున్న పనులు, కొండ్రికల్ల బ్రిడ్జి నిర్మాణ పనుల విషయంలో జువ్వాడి కుటుంబానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలపై కృష్ణారావు సమాధానం చెప్పాలని కోరారు. సొంత పార్టీ కార్యకర్తలకు సైతం పనులు దక్కకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

విగ్రహం ఏర్పాటుకు రూ.26 లక్షల ఖర్చుపై ప్రశ్నలు

తన తండ్రి విగ్రహం ఏర్పాటుకు మెట్‌పల్లి మున్సిపాలిటీ నిధుల నుంచి సుమారు రూ.26 లక్షలు ఖర్చు చేశారన్న ఆరోపణలపై జువ్వాడి కుటుంబం ప్రజలకు వివరణ ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ప్రజాధనం వినియోగంపై ప్రశ్నించే ముందు గతంలో జరిగిన ఖర్చులపై స్పష్టత ఇవ్వాలని అన్నారు.

దేవాలయ భూములు, వీఎల్‌టీ అనుమతులపై విచారణ జరపాలి

చారిత్రక కట్టడాలు, దేవాలయాలకు సంబంధించిన భూముల విషయంలో వీఎల్‌టీ అనుమతుల పేరుతో అక్రమాలకు అవకాశం కల్పిస్తున్నారన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కోరుట్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నందున అనుమానాస్పద అనుమతులను పరిశీలించి, అక్రమాలు జరిగినట్లు తేలితే రద్దు చేయాలని సవాల్ విసిరారు.

ప్రజాసేవే కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ లక్ష్యం

గతంలో ఎమ్మెల్యేలుగా పనిచేసిన గంగుల భూమయ్య, వర్ధినేని వెంకటేశ్వరరావు, కొమిరెడ్డి జ్యోతక్క, కొమిరెడ్డి రాములు, కల్వకుంట్ల విద్యా సాగర్ రావు అనుసరించిన సంప్ర దాయాలను కొనసాగిస్తూ డాక్టర్ సంజయ్ కుమార్ ప్రజాసేవకు ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. విద్య, వైద్యం, యువతకు ఉపాధి అవకాశాలు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషికి ప్రజల్లో ఆదరణ లభిస్తోందన్నారు.

ఇప్పటికైనా వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాలు మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని జువ్వాడి కృష్ణారావుకు సూచించారు. రాజకీయ విమర్శలకు ప్రజాక్షేత్రంలోనే ప్రజలు తగిన సమాధానం చెబుతారని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర రావు, నాయకులు కిషోర్, పూదారి సుధాకర్ గౌడ్, భీమనాతిని సత్యం,దివకొండ విష్ణువర్ధన్ ముదిరాజ్, జావిద్, అరెల్లి రాజా గౌడ్, ఆకుల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ పర్యటన అనుభవాలపై విద్యార్థులతో బండి సంజయ్ ముచ్చట్లు

మొదటి పేజి తరువాయి

పర్యటన విజయవంతంగా ముగించుకుని వచ్చిన విద్యార్థులు మంత్రిని కలిసి, ఆయన సహకారంతో ఎన్నో చారిత్రక ప్రదేశాలను చూడగలిగామని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో బండి సంజయ్ సరదాగా ముచ్చటించారు. ఢిల్లీ పర్యటనలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అంటూ ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, అన్ని సౌకర్యాలు బాగున్నాయని విద్యార్థులు సమాధానమిచ్చారు.

రాజ్యసభకు ఎవరు వెళతారు..?

ఢిల్లీ పర్యటనలో ఏం నేర్చుకున్నారు? పార్లమెంట్‌లో రాజ్యసభను చూశారా? ఆ సభకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు? రాజ్యసభ ఛైర్మన్ ఎవరు? ప్రధానమంత్రి సంగ్రహాలయంలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలేమిటి? ప్రధానితో ఫొటో దిగారా? అంటూ బండి సంజయ్ విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులు చిరునవ్వులతో సమాధానాలు చెబుతూ తమ పర్యటన అనుభవాలను పంచుకున్నారు.

కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసం బాగుందని ఓ విద్యార్థి చెప్పడంతో ఆయన స్పందించారు. ప్రజలు ఓటేసి ఎంపీగా గెలిపించడం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించడం వల్లే అలాంటి అధికారిక నివాసంలో ఉండగలుగుతున్నానని వివరించారు.విద్యార్థులు కూడా కష్టపడి చదివి, భవిష్యత్తులో ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తే ఎంపీలుగా ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా మహిళలకు చట్టసభల్లో 33 శాతం



రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించి ప్రజాసేవలోకి రావాలని పిలుపునిచ్చారు.

దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌కు పెద్దపల్లిలో హాల్ట్ కల్పించాలి

- సామాజిక ఉద్యమకారుడు, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొంకటి లింగమూర్తి

- ఎంపీ గడ్డం వంశీకృష్ణకు రైలు నిలుపుదలపై విజ్ఞప్తి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో 12721 నంబర్ హైదరాబాద్-నిజాముద్దీన్ దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌కు నిలుపుదల కల్పించేలా చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను సామాజిక ఉద్యమకారుడు, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొంకటి లింగమూర్తి కోరారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఆయన వినతి పత్రాన్ని సమర్పించారు. గతంలో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ జి.వెంకటస్వామి పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో ఈ రైలుకు హాల్ట్ ఏర్పాటు చేయించారని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో వైద్య చికిత్సలు, ఇతర పనుల కోసం వెళ్లేవారు రాత్రి 10 గంటలకు దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరితే అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో పెద్దపల్లికి చేరుకునే సౌకర్యం ఉండేదని తెలిపారు. ప్రస్తుతం ఈ రైలు నిలుపుదల లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కృత్రిమ అవయవాలు అమర్చించుకునేందుకు



జైపూర్‌కు వెళ్లే దివ్యాంగులతో పాటు కాజీపేట, వరంగల్, బల్లార్షా, వర్ధా, సేవాగ్రామ్ ఆసుపత్రులకు వెళ్లే ప్రజలకు పెద్దపల్లిలో రైలు హాల్ట్ అవసరమని వివరించారు. వరంగల్, కాజీపేటలో ఆగిన తర్వాత మంచిర్యాలలో మాత్రమే నిలిచే రైళ్లను అందుకోవడానికి చాలామంది పెద్దపల్లి ప్రాంత ప్రజలు మంచిర్యాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. మంచిర్యాలలో దిగిన ప్రయాణికులు అక్కడి నుంచి బస్సులో గోదావరిఖనికి, అక్కడి నుంచి పెద్దపల్లికి చేరుకుని కరీంనగర్‌కు వెళ్తున్నారని తెలిపారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌తోపాటు సంబంధిత రైళ్లకు పెద్దపల్లిలో నిలుపుదల కల్పించేందుకు ఎంపీ ప్రత్యేకంగా కృషి చేయాలని కొంకటి లింగమూర్తి విజ్ఞప్తి చేశారు.

ఘనంగా ముగిసిన వారం రోజుల ఆధ్యాత్మిక ప్రవచనాలు

- ప్రవచనకర్త రామమోహన్ రావు కు ఘన సన్మానం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు భక్తిశద్ధల నడుమ ఘనంగా ముగిశాయి. గత ఏడు రోజులుగా ప్రవచనకర్త రామమోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాలు గ్రామంలో ఆధ్యాత్మిక సందడిని నెలకొల్పాయి. ప్రతిరోజూ శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రవచన కార్యక్రమాలకు గ్రామంలోని భక్తులు,మహిళలు ,యువకులు,పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రామాయణం, ధర్మం ,భక్తి,మానవతా విలువలు,ఆధ్యాత్మిక జీవన విధానం వంటి అంశాలపై ప్రవచనకర్త వివరించిన సందేశాలను భక్తులు ఆసక్తిగా ఆలకించారు.ఆధ్యాత్మిక ప్రవచనాల ద్వారా భక్తుల్లో భక్తిభావంతో పాటు ధర్మం పట్ల



అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు కొనసాగాయి.వారం రోజుల పాటు కొనసాగిన ఈ ప్రవచన కార్యక్రమాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ప్రతిరోజూ భక్తులు ఆలయానికి చేరుకుని ప్రవచనాలను వినడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.వారం రోజుల పాటు భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలను అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తిభావం,ఆధ్యాత్మిక చింతన, ఐకమత్యం పెంపొందుతాయని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.భవిష్యత్తులోనూ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సూర ప్రభుదాసు,మాజీ ఎంపీటిసి తమ్ముడవేన మల్లేశం,కుంట రాజేశ్వర్ రెడ్డి,కామ రాజు,దిడ్డి శంకరయ్య,తమ్మనవేణి ఐలయ్య,ఆవుల జగన్,గ్రామ పెద్దలు,భజన భక్తమండలి సభ్యులు కలిసి ప్రవచనకర్త రామమోహన్ రావు ను శాలువలతో ఘనంగా సన్మానించారు.

ఎలినినో ప్రభావం పై రైతులకు అవగాహన

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : ఏ లినోవో ప్రభావం తో యాసంగి పంటల సాగుపై మండల వ్యవసాయ అధికారి సంధ్య కేవికే రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త భాస్కర్ మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు ,ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి లో నీటి లభ్యత తక్కువ ఉన్నందున వరికి బదులుగా ఆరుతడి పంటలు వేసుకొని ఎలినినో ప్రభావంను ఎదుర్కోవాలని రైతులు వారు పొలాల యొక్క అవశేషాలను తగలబెట్టడం వలనే నేలలో పంటకు మంచి చేసే సూక్ష్మజీవులు కూడా చనిపోయి నేల ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు కేతి బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు నేల సంరక్షణ,సుస్థిర వ్యవసాయం,



సమతుల్య ఎరువుల వాడకం గురించి అవగాహనకల్పిస్తున్నామని తెలిపారు, రైతు సోదరులు విచక్షణా రహితంగా రసాయన ఎరువులు, పురుగు మందులను వాడటం వలన నేల ఆరోగ్యం దెబ్బతింటుందని, మానవాళికి కూడా అనారోగ్య సమస్యలు ఏర్పడి కుటుంబ ఆర్థిక వ్యవస్థ పైన ప్రభావం చూపిస్తుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో వారితోపాటు మండల ఏఈవో లు ఈశ్వర్ రెడ్డి, సంకీర్తన , సతీష్ రైతులు పాల్గొన్నారు.

నేరాలు-ఘోరాలు

గుంతల రోడ్డుతో కార్మికుల ప్రాణాలకు ముప్పు!

- 11వ గని మార్గంలో ప్రమాదం..

- కార్మికుడికి తీవ్ర గాయాలు

గోదావరిఖని, ప్రభాత వార్త:

ఆర్జీ-1 పరిధిలోని 11వ గనిలో బదిలీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ సింగరేణి రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయనను గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన వైద్యం అవసరం కావడంతో హైదరా బాద్‌కు తరలించారు.



11వ గనికి కార్మికులు రాకపోకలు సాగించేందుకు ఓసీపీ-3 నుంచి బావి వరకు నిర్మించిన రహదారి ప్రస్తుతం గుంతలమయంగా మారింది. పలుమార్లు గుంతలు ఏర్పడటం, ప్రమాదాలు చోటుచేసుకోవడం జరుగుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రహదారిని పునర్నిర్మించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) ఆధ్వర్యంలో గతంలోనే యాజమాన్యానికి పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని సంఘం నాయకులు ఆరోపించారు.కార్మికులు విధులకు వెళ్లే మార్గంలో కనీస రహదారి సౌకర్యం కల్పించకపోవడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని టీబీజీకేఎస్ ఆర్జీ-1 ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం నిర్లక్ష్యాన్ని వీడి, యుద్ధప్రాతిపదికన రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. మరో ప్రమాదం జరగకముందే సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన కార్మికుడు రాజశేఖర్‌ను పరామర్శించిన వారిలో పిట్ సెక్రటరీలు వాసర్ల జోసెఫ్, అప్సర్ పాషా ఉన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఓదెల విద్యార్థి శ్రీనిత్ ఎంపిక



ఓదెల,ప్రభాతవార్త :

ఓదెల మండలంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి శ్రీనిత్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ నెల 12, 13, 14 తేదీల్లో వికారాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో శ్రీనిత్ పాల్గొననున్నట్లు పాఠశాల పీడీ రాజేందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి రమేష్ విద్యార్థి శ్రీనిత్‌ను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లోనూ శ్రీనిత్ అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.శ్రీనిత్ సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

మరణం లోను వెలుగులు నింపిన మహానుభావుడు..

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని వల్లంపల్లి గ్రామానికి చెందిన సందెల రాజమల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పుట్టెడు దుఃఖంలోనూ ఆయన కుటుంబ సభ్యులు తీసుకున్న గొప్ప నిర్ణయం ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపింది. వైద్యుల సూచన మేరకు రాజమల్లయ్య నేత్రాలను దానం చేసేందుకు ఆయన కుమారులు, కాంగ్రెస్ నాయకులు సందెల తిరుపతి, సందెల నరేష్ ముందుకు వచ్చారు. దీంతో ఇద్దరు చూపులేని వ్యక్తులకు తిరిగి చూపు పొందే అవకాశం కల్పించారు. నేత్రదానం మహాదానమని, ఒక వ్యక్తి చేసిన నేత్రదానం ఇద్దరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని పలువురు పేర్కొన్నారు. తండ్రి మరణించిన విషాద సమయంలోనూ ఆయన నేత్రాలను దానం చేయాలనే కుమారుల నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలిచింది. ఈ గొప్ప మానవతా నిర్ణయంపై గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ తరఫున రాజమల్లయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, తిరుపతి, నరేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతికి ఘన సన్మానం

మేడిపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా ఎన్నికైన ఆడువాల జ్యోతిని మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు పార్టీ అధిష్ఠానం సరైన నాయకత్వాన్ని ఎంపిక చేసిందని టీపీసీసీ గల్ఫ్ బోర్డు కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. జ్యోతి నాయకత్వంలో జిల్లాలో మహిళా కాంగ్రెస్ మరింత అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బద్దం రాజేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చేవూరి నాగరాజు, మాజీ సర్పంచ్ వెల్మ నవీన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆరూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వ్యాపారులపై ఈపెట్ కేసులు

జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..: పట్టణంలోని రహదారులపై దుకాణ సామగ్రిని ఉంచి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తే దుకాణ యజమానులపై ఈపెట్ కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశ్ హెచ్చరించారు. పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీతో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రహదారులు ఇప్పటికే ఇరుకుగా మారాయని తెలిపారు. దీనికి తోడు కొంతమంది వ్యాపారులు దుకాణాలకు సంబంధించిన సామగ్రిని రోడ్లపైకి తీసుకొచ్చి ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందన్నారు. రోడ్లపై సామగ్రి పెట్టకుండా దుకాణాల పరిధిలోనే ఉంచుకోవాలని వ్యాపారులకు ప్రతిరోజూ సూచిస్తున్నప్పటికీ కొందరు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. ఇకపై రహదారులపై సామగ్రిని ఉంచి రాకపోకలకు ఇబ్బంది కలిగించే వ్యాపారులపై గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే ఈపెట్ కేసులు నమోదు చేసి కోర్టుకు అప్పగిస్తామని హెచ్చరించారు. ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ మల్లేశ్ సూచించారు. ముఖ్యంగా దుకాణాలకు సంబంధించిన సామగ్రితో పాటు గోస్సైన్ బోర్డులను కూడా తమ దుకాణాల పరిధిలోనే ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో కండ్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థినుల సత్తా

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ అండర్19 వాలీబాల్ బాలికల విభాగం పోటీలలో జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం అభ్యసిస్తున్న గమ్య,హరిణిలు అత్యుత్తమ ప్రదర్శన కలతో విశేష రాణించారు. విద్యార్థినుల ఈ విజయానికి పీడీ అజీమ్, ప్రత్యేక శిక్షణ అందించారు.రాష్ట్ర స్థాయిలో పాఠశాల కీర్తిని చాటిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ డి.సరితా దేవి,వైస్ ప్రిన్సిపాల్ కె. నాగేష్,పీడీలు అజీమ్,వినీత్,ఉపాధ్యాయ బృందం ఘనంగా అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాద బాధితురాలిని పరామర్శించిన దావ వసంత సురేష్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామానికి చెందిన తోట జమున ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా విషయం తెలుసుకున్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ మంగళవారం రోజున బాధితురాలిని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,ధైర్యం చెప్పారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడిగేల గంగారెడ్డి,మాజీ సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ రెడ్డి,తోట మహేష్,బాలు,రాజిరెడ్డి,గోపాల్ రెడ్డి,రమేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘ భవనాల నిర్మాణానికై ఎమ్మెల్యేకు వినతి

కొడిమ్యాల, ప్రభాతవార్త: కొడిమ్యాల మండల కేంద్రంలోని మేర సేవా సంఘం, స్వర్ణకార సంఘాలకు ప్రత్యేక భవనాలు నిర్మించేందుకు అవ సరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆయా కుల సంఘాల నాయకులు చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యంను మర్యాద పూర్వకంగా కలిశారు. కొడిమ్యాల సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆయా కుల సంఘాలకు ప్రత్యేక భవనాలు లేకపోవడంతో సమావేశాలు నిర్వహించుకోవడానికి, సామాజిక కార్యక్రమాలు చేపట్టడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సంఘాల ఐక్యతను పెంపొందించడంతో పాటు సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రాలుగా నిలిచేలా మేర సేవా సంఘం, స్వర్ణకార సంఘాలకు ప్రత్యేక భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇందుకోసం అవసరమైన నిధులను కేటాయించి భవన నిర్మాణాలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కుల సంఘాల నాయకుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం సానుకూలంగా స్పందించి మేర సేవా సంఘం, స్వర్ణకార సంఘాలకు సంబంధించిన రెండు భవనాల నిర్మాణానికి త్వరలోనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీబీ చైర్మన్ గుడి మల్లికార్జున్ రెడ్డి, నసీరోద్దీన్, కుల సంఘ నాయకులు రాపర్తి నర్సింగరావు, లక్ష్మణ్, గంగాధర్, గజ్జెల కరుణాచారి, శ్రీనివాస్, రామగిరి లక్ష్మణ్, చారి తదితరులు పాల్గొన్నారు.



కోరుట్ల వార్త



ఉచితంగా రిటైర్డ్ ఉద్యోగుల జీవన ప్రమాణం

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల డిపోలో విశ్రాంతి ఉద్యోగులకు పోస్ట్ ఆఫీస్ అధికారులు అంజయ్య, శ్రీనివాస్, వారి టీం రిటైర్డ్ ఉద్యోగుల జీవన ప్రమాణం ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల డిపో విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షుడు రాణా ప్రతాప్ సింగ్, రాజ గంగారం, కార్యదర్శి లక్ష్మణ్, కెవి స్వామి, కిషన్ రావు, రాస భూమయ్య, విశ్రాంతి ఉద్యోగుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల గడి బురుజుల పరిరక్షణకై పాటుపడుదాం

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణ వారసత్వ చరిత్రాత్మక సంపదైన కోరుట్ల కోట బురుజులను కాపాడుకునేందుకు అఖిలపక్ష, కుల సంఘాలు, యువజన సంఘాలు,మహిళా సంఘాలు, స్వచ్ఛంధ సంఘాల సభ్యులతో బుధవారం రోజున ఉదయం 10 గంటలకు సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు గడి గురించి వద్ద నిర్వహించే సమావేశ ఏర్పాట్లను మంగళవారం పరిశీలించారు. ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాల్సిందిగా కోరారు.

ఘనంగా ఆకాశ దీపోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో ఈ రోజు కార్తికమాసం ను పురస్కరించుకుని ఆకాశ దీపోత్సవం కార్యక్రమం వైభవంగా ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి వైధిక నిర్వహణలో జరిగింది. ఈ వేడుకల్లో ధర్మపురి దేవస్తాన మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, ఆలయ చైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు నేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, చిలువేరి విజయకుమార్, గొడికే రాములు, శ్రీమతి చిట్యాల పద్మ, ఈఓ ఎం.విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పి. నర్సయ్య, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.



రైతులకు అండగా ప్రజా ప్రభుత్వం..

- 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో ధాన్యం కొనుగోలు నగదు జమ
- సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్
- ఆరుతడి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు



సుల్తానాబాద్, ప్రభాతవార్త: రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచించారు. సుల్తానాబాద్ మండలంలోని నర్సయ్యపల్లి, బొంతకుంటపల్లి, గర్రెపల్లి, భూపతిపూర్ గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సూపర్ ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యాసంగిలో వరి సాగుకు బదులుగా మొక్కజొన్న, శనగ వంటి తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు.

సమిష్టి కృషితో ఎల్‌నినోను ఎదుర్కొందాం

అనంతరం సుల్తానాబాద్ మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ప్రజలు, రైతులు ఇప్పటి నుంచే సిద్ధంగా ఉండాలని అన్నారు. భూగర్భ జలాలు తగ్గిపోతున్న నేపథ్యంలో వరికి బదులుగా మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, పత్తి తదితర ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. తక్కువ నీటితో అధిక దిగుబడులు సాధించే పంటలను ఎంచుకోవాలని తెలిపారు.గ్రామాల్లో సర్పంచులు రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలని, నీటిని పొదుపుగా వినియోగించేలా ప్రోత్సహించాలని కోరారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాల ఎన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశంలో పలు అభివృద్ధి, ప్రజా సమస్యలకు సంబంధించిన అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, తహసీల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో నీలగిరి దివ్య దర్శన్‌రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నామని రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ డిమాండ్‌కు దీటుగా సింగరేణి బొగ్గు సరఫరా

- జెన్‌కో కేంద్రాలకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు
- నైనీ నుంచి యాదాద్రికి 16 వేల టన్నుల తరలింపునకు కార్యాచరణ

గోదావరిఖని ,ప్రభాతవార్త:
రానున్న వేసవిలో ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని సింగరేణి కీలక కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు రోజుకు 75 వేల టన్నుల బొగ్గు సరఫరా చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ఇంధనాన్ని నిరంతరాయంగా అందించడంతోపాటు, ఒడిశాలోని నైనీ బొగ్గు గని నుంచి యాదాద్రి థర్మల్ కేంద్రానికి రోజుకు 16 వేల టన్నుల బొగ్గు తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది.

రాష్ట్ర అవసరాలకే తొలి ప్రాధాన్యం

హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో మంగళవారం సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, తెలంగాణ జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమన్వయ సమావేశం జరిగింది. జెన్‌కోకు ప్రస్తుతం అందిస్తున్న బొగ్గు సరఫరాను మరింత పెంచాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. తెలంగాణ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు రవాణాలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఆ తర్వాతే ఇతర రాష్ట్రాల విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలని సింగరేణి డైరెక్టర్లు, ఏరియా జనరల్ మేనేజర్లకు సీఎండీ ఆదేశించారు.

మరింత బొగ్గు ఇచ్చేందుకు సిద్ధం

గత మూడు, నాలుగేళ్లతో పోలిస్తే ఈ ఏడాది



తెలంగాణ జెన్‌కోకు అధికంగా బొగ్గు సరఫరా చేస్తున్నట్లు బుద్ధప్రకాష్ జ్యోతి వెల్లడించారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగితే సింగరేణి తన ఉత్పత్తి సామర్థ్యానికి అనుగుణంగా అదనపు బొగ్గు అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు. విద్యుత్ కేంద్రాల అవసరాలు, బొగ్గు నిల్వలు, రవాణా సామర్థ్యాన్ని నిరంతరం సమీక్షిస్తూ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నైనీ నుంచి రవాణాపై ప్రత్యేక దృష్టి

ఒడిశాలోని నైనీ బొగ్గు గనిలో రోజుకు 20 వేల టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు సీఎండీ తెలిపారు. ప్రస్తుతం గనిలో మూడు లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే స్థానికంగా ఎదురవుతున్న రవాణా సమస్యల కారణంగా బొగ్గు తరలింపులో జాప్యం జరుగుతోందని జెన్‌కో సీఎండీ డాక్టర్ హరీష్ వివరించారు. ఈ నెలాఖరు నుంచి యాదాద్రి థర్మల్ కేంద్రానికి రోజుకు కనీసం 16 వేల టన్నుల బొగ్గు తరలించేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గని నుంచి సమీప రైల్వే సైడింగ్ వరకు రోడ్డు మార్గంలో బొగ్గు రవాణాను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. గత సమావేశాలతో పోలిస్తే సరఫరా మెరుగుపడిందని సంతృప్తి వ్యక్తం చేశారు.

పరీక్ష ఫీజుల విషయంలో విద్యార్థినులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ల సందీప్, జిల్లాల ప్రశాంత్

ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని అధికారులకు డిమాండ్



పెద్దపల్లి, ప్రభాతవార్త:
పరీక్ష ఫీజుల విషయంలో బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బాలికల కళాశాలలో పరీక్ష ఫీజులు స్వీకరించడం లేదని తెలియడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు కళాశాలకు వెళ్లి విద్యార్థినుల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ 70 శాతం హాజరు లేదనే సాకుతో చాలామంది విద్యార్థినుల పరీక్ష ఫీజులను నిలిపివేశారని ఆరోపించారు. ఫీజుల కోసం వచ్చిన విద్యార్థినులను సాయంత్రం 6 గంటలు దాటిన తర్వాత కూడా కళాశాలలో ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. ముందుగా ఫీజులు తీసుకోకుండా జాప్యం చేసి, ఇప్పుడు జరిమానాతో చెల్లించాలని చెప్పడం వల్ల విద్యార్థినులపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినులు సాధారణ పరీక్ష ఫీజు చెల్లించడానికే ఇబ్బందులు పడుతున్న సమయంలో జరిమానా ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. హాజరు శాతం తక్కువగా ఉందని ఫీజు తీసుకోకుండా అడ్డుకున్న ప్రిన్సిపాల్, జరిమానాతో ఫీజు చెల్లిస్తే హాజరు ఎలా పెరుగుతుందని నిలదీశారు. జరిమానా రూపంలో వసూలు చేసే డబ్బు ఇంటర్మీడియట్ బోర్డుకు చేరుతుందా లేక ప్రిన్సిపాల్ వ్యక్తిగతంగా వినియోగించుకుంటారా అని వారు అనుమానం వ్యక్తం చేశారు. విద్యార్థినుల నుంచి సకాలంలో ఫీజులు తీసుకోకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని, అందువల్ల ప్రిన్సిపాల్ తన జేబు నుంచి విద్యార్థుల పరీక్ష ఫీజులు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులను భయపెట్టి వారి భవిష్యత్తుకు ఇబ్బందులు కలిగిస్తున్న ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని సంబంధిత అధికారులను కోరారు. స్పందించకపోతే డీఐఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మామిడిపల్లి అరవింద్, సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు తాండ్ర గౌతమ్ సాహూ, నాయకులు అభిలాష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్‌ను కలిసిన చిరకాల మిత్రులు

- పెద్దపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్ బాకం ఓం ప్రకాష్‌కు స్నేహితుల అభినందనలు



పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్ బాకం ఓం ప్రకాష్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో చిరకాల స్నేహితులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి అభినందనలు తెలిపారు. గతంలో మంథని, సుల్తానాబాద్, కరీంనగర్ జిల్లా కేంద్రంలో విధులు నిర్వహించిన ఓం ప్రకాష్ తిరిగి పెద్దపల్లి జిల్లా సబ్ రిజిస్ట్రార్‌గా రావడంతో స్నేహితులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్, బీజేపీ సీనియర్ నాయకులు జంగ చక్రధర్ రెడ్డి, పులిపాక రమేష్, రాజం కొమురయ్య, పర్ష సమ్మయ్య, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సన్న వడ్లకు మద్దతు ధర రూ.3,500కు పెంచాలి

జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి డిమాండ్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

రైతులు పండించిన ఏడు రకాల సన్న వరి ధాన్యానికి క్వింటాలుకు మద్దతు ధర రూ.3,500కు పెంచడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్‌ను వెంటనే చెల్లించాలని జిల్లా రైతు ఐక్యవేదిక అధ్యక్షుడు నల్ల రమేష్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్‌ను కలిసి రైతుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.2,441 మద్దతు ధర చెల్లిస్తోందని, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దానిని రూ.3,500కు పెంచాలని కోరారు. మార్కెట్లో సన్న బియ్యం క్వింటాలుకు రూ.10 వేల వరకు విక్రయిస్తుండగా, ధాన్యం పండించడానికి ఎన్నో కష్టాలు పడుతున్న



రైతులకు మాత్రం తగిన ధర లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది దళారులు రైతుల కల్లాల వద్దకే వచ్చి క్వింటాలుకు కేవలం రూ.2,600 చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రైతులను దోచుకుంటున్న దళారులపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్‌ను కూడా జమ చేయాలని కోరారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, వారి కష్టానికి తగిన ప్రతిఫలం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పడాల రాజేందర్, జవ్వాజి రాకేశ్‌తో పాటు ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు కృషి

సర్పంచ్ చిలివేరి విజయ.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త



:గ్రామంలో నీటి ఎద్దడి నివారణకు కృషి చేస్తామని సర్పంచ్ చిలివేరి విజయ విజయ్ గౌడ్ అన్నారు.మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో గత పదేళ్ల నుండి కనీస నీటి సదుపాయం లేని సుమారు 60ఇళ్లకు నీటి సదుపాయం కల్పించి మంగళవారం సర్పంచ్ చిలివేరి విజయ ప్రారంభించారు.అలాగే ఇటీవల గవర్నర్ చేత రజత పథకం అందుకున్న మునుగోటి షణ్ముఖ శర్మను సన్మానించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సంపంగి యమున మైసరెడ్డి,వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బీమా సొమ్ము అందజే

తిమ్మాపూర్, ప్రభాత వార్త



:కరీంనగర్లోని 8వ డివిజన్ అలుగునూర్ లో శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం సభ్యుడైన దాసం రమేష్ ఇటీవల అనారోగ్యం చేత మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ డబ్బులు అందజేశారు. బకాయిలు పోను మిగతా రూ 33,835/ నామిని భార్య దాసం సుమలత,తల్లి దాసం లక్షి ్మలకు సంఘం అధ్యక్షులు జూప దేవేందర్ రెడ్డి, తిమ్మాపూర్ సంఘం అధ్యక్షులు వావిలాల అంజిరెడ్డి, ఉపాధ్యక్షులు అగునూరి నరేష్ కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు చల్ల శ్రీనివాస్,చిందం చంద్రయ్య, గుడిపాటి లక్ష్మారెడ్డి,గంజి సంజీవ్, చిందం మల్లేశం చౌదరి పరుశరాములు,సిల్లపర్స య్య,తమ్మనవేని ఓదెలు,గోపు తిరుపతిరెడ్డి,మామిడి సత్యనారాయణ రెడ్డి, అకౌంటెంట్ హనుమండ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సమస్యలపై సమీక్ష సమావేశం

చిగురుమామిడి, ప్రభాత వార్త



:కలెక్టర్ ఆదేశాలు ప్రకారం రాబోయే ఎల్నినో పరిస్థితి ఎదురుకోవడానికి డ్రికింగ్ వాటర్ పైన మండల పరిషత్ సమావేశ మందిరం లో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం లో నవంబర్ 15 నుండి డిసెంబర్ 31 వరకు మండల స్థాయి టీం లు గ్రామంలో పర్యటన చేస్తారు. డ్రింకింగ్ వాటర్ సమస్య లు గుర్తింపు, పరిష్కారం కొరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ లు చొరవ చూపాలని కోరారు. జలసిరి వర్క్ అత్యంత ప్రాధాన్యత తో పూర్తి చేయాలనీ ఎంపీడీఓ రామ్మోహన చారి తెలిపారు. ఈ సమావేశం లో ఎంపీవో కిరణ్ కుమార్ ఏఈ ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంట్రా జలజ ఏఈఈ ఎంబీ గ్రిడ్,సురేష్ ఏఈ ఆర్ అండ్ బి సురేష్, ఏవో పున్నం చందర్, ఏ పి వో రాజు, సర్పంచ్ లు చింతపుల నరేందర్, కాటం సంపత్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సింగిల్ విండో, ఐకేపీ కొనుగోలు కేంద్రాల ప్రారంభం

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలంలోని సింగిల్ విండో తో బాటు, ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు బొమ్మనపల్లి ఉల్లంపల్లి గ్రామాలలో మంగళవారం ప్రారంభించడం జరిగింది.వరిధాన్యం మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ ఏ రకం రూపాయలు 2461, సాధారణ రకం 2442 రూపాయలు కాగా, సన్న రకం వరి దాన్యంకు 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుంది.ఈ కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవములో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి గారు, ప్యాక్స్ ఛైర్మెన్ చిట్టుమల్ల రవిందర్ గారు, ఏవో పూర్ణ చందర్, ఏపీఎం రజిత, సీసీ సత్యనారాయణ,

అంగన్వాడీ కేంద్రంలో యూనిఫామ్ పంపిణి

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త



మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం విద్యార్థులకు యూనిఫామ్ లను సర్పంచ్ చిట్యాల రాజారామ్,ఉప సర్పంచ్ కసాడి తిరుపతి లు మంగళవారం పంపిణి చేశారు.అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలను పంపించాలని,అంగన్వాడీ ద్వారా అందచేసే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థుల తల్లి తండ్రులను సర్పంచ్ కోరారు.ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బిజ్జారపు శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు

పది గంటలైనా తెరుచుకోని సర్కార్ దవాఖ

జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపమే కారణం

చిగురుమామిడి, ప్రభాత వార్త



: చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం ఉదయం 10 గంటలకు కూడా తెరుచు కోవడం లేదని వివిధ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రేకొండ గ్రామానికి చెందిన ఓ బాలుడిని కోతి కరవడం తో చికిత్స కోసం తొమ్మిది గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తే డాక్టర్, సిబ్బంది ఎవరు కూడా అందుబాటులో లేరని, పది గంటల వరకు ఎదిరి చూడాల్సి వచ్చిందని ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు. ఈ విషయం పై ఎవరికైనా చెబుదాం అని కనీసం ఫోన్ చేద్దాం నెంబర్ కోసం చూస్తే నెంబర్ కానీ, డాక్టర్ల పేరుతో కనీసం బోర్డు కూడా లేదని వాపోతున్నారు. ఇక ఆదివారం అయితే ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ మాత్రం ఉండటం లేదని ఎవరో ఒకరు ఏ ఎన్ ఎం మాత్రమే ఉంటారని అంటున్నారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణంగా చెబుతున్నారు చికిత్స కోసం వస్తున్న మండల ప్రజలు.

పేద విద్యార్థికి అధ్యాపకుల ఆర్థిక సహాయం

చిగురుమామిడి, ప్రభాత వార్త



:చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రేకొండ గ్రామానికి చెందిన బొడ్డు అంజలి ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఇటీవల అంజలి తండ్రి బొడ్డు కొమురయ్య తీవ్ర అనారోగ్యానికి గురై అకాల మరణం చెందారు, విద్యార్థి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని కళాశాల ప్రిన్సిపాల్ శశిధర్ శర్మ అధ్యాపకులు మంగళవారం రేకొండ లోని విద్యార్థిని ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అంజలి ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసే వరకు అమ్మాయికి కావాల్సిన అన్ని రకాల పాఠ్యపుస్తకాలను, పరీక్ష ఫీజులను కళాశాల సిబ్బంది బరిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జనార్దన్, రవికుమార్, గోవర్ధన్ రెడ్డి, మహేందర్, చంద్రశేఖర్, మమత, స్వరూప, కవిత తదితరులు పాల్గొన్నారు.



ఆయా గ్రామాల సర్పంచ్ లు, ప్యాక్స్ డైరెక్టర్ లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జీపీఓ లు, గ్రామ సంఘం పాలకవర్గం, విఓఎ లు, కొనుగోలు కమిటీ మెంబర్లు, వివిధ గ్రామాల రైతులు హమాలీలు హాజరు అయినారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో కూడా ముల్కనూర్, రామంచ, రేకొండ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల సర్పంచ్ లు, సింగిల్ విండో సీఈఓ కుమార్, సిబ్బంది నర్స య్య, లింగయ్య, పవన్ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మల్లాపూర్, ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మల్లాపూర్ ఆధ్వర్యంలో వానాకాలం (ఖరీఫ్) 2026-27 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మల్లాపూర్‌లోని ఏఎంసీ మార్కెట్‌లో ప్రారంభించారు.పీఏసీఎస్ అధ్యక్షులు వెంపేట నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లాపూర్ ఎంఆర్ఓ రామచందర్ హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వ నిబంధనల ప్రకారం మద్దతు ధర పొందాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సహకార అసిస్టెంట్ రిజిస్ట్రార్ మోరపాక శ్రీనివాస్ , మల్లాపూర్ గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్ , సంఘ కార్యదర్శి పాదం భూమేష్ , ఆర్ఐ అశోక్ గారు , ఏఎంసీ కార్యదర్శి సురేందర్ , రైతులు పుండ్రా లక్ష్మారెడ్డి, పుండ్రా శ్రీనివాస్ రెడ్డి, మట్ల సోమయ్య, క్యాతం సురేష్, ఏనుగు వెంకట్ రెడ్డితో పాటు సంఘ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

జ్ఞానోదయ విద్యార్థినికి జిందాల్ స్కాలర్‌షిప్ మంజూరు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త



:మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న కరిపే అంజనికి జిందాల్ స్కాలర్‌షిప్ మంజూరైంది. ఈ సందర్భంగా మంగళవారం కళాశాల కరస్పాండెంట్ ఇల్లెందుల శ్రీనివాస్ విద్యార్థినికి జిందాల్ స్కాలర్‌షిప్ చెక్కును అందజేశారు. చదువులో మెరుగైన ప్రతిభ కనబరుస్తున్న అంజనిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కుమార్, అధ్యాపకులు కోలు రవి, పూసాల రాజపాల్ తదితరులు పాల్గొన్నారు.

25 మంది లబ్ధిదారులకు రూ.5.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:



ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.5,75,000 విలువైన చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందజేశారు. అనారోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలకు వరం

డిఎల్పిఓ రాజేంద్ర ప్రసాద్.

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలకు వరం అని,ప్రతీ ఇంటి పరిసరాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలని డీ ఎల్ పి ఓ చెన్న రాజేంద్ర ప్రసాద్ అన్నారు.మండలంలోని ఏఎస్ఆర్ తండా,ఆత్మకూర్, పాటిమీది తండా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇంకుడు గుంతలు,పలు అభివృద్ధి పనులు మంగళవారం డీఎల్పీవో రాజేంద్ర ప్రసాద్ సందర్శించారు.కాగా ఏఎస్ఆర్ తండాలో ఇంకుడు గుంత కు భూమిపూజ,ఆత్మకూర్ లో వివో భవన,ఇంకుడు గుంత నిర్మాణం పనులు, పాటిమీది తండాలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం పనులను డి ఎల్ పివో పరిశీలించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ లు చిట్యాల రాజారామ్, హపావత్ రాజు,పంచాయతీ కార్యదర్శులు మహేష్, వినయ్,తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా

రక్షక భట నిలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

నేరాల నియంత్రణపై నిరంతరం నిఘా ఉంచుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ, సిబ్బంది విధులు, పెండింగ్ కేసులు, కేసుల దర్యాప్తు పురోగతి, ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షి చారు. నేరాల నియంత్రణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, రౌడీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో తరచూ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ నేరాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన కేసుల్లో ఎలాంటి జాప్యం చేయకుండా కేసులు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు. స్టేషన్ రికార్డులు, రిజిస్టర్లను క్రమబద్ధంగా నిర్వహించడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కేసులకు సంబంధించిన వాహనాలను



భద్రపరచాలని ఆదేశించారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, గ్రామాల్లో రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతిరోజూ వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిరక్ష ్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ ఉపేంద్రాచారి, లక్పతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ఫలాలతో ఉన్నత స్థానాలకు చేరాలి నేతల పిలుపు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

నేటి ఆధునిక సమాజంలో విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకొని ప్రపంచంతో పోటీ పడాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం ఎలగందుల భిక్షపతి మాదిగ అధ్యక్షతన జరిగిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల జిల్లా స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా బొర భిక్షపతి మాదిగ, పుట్ట రవి మాదిగ, చెంచల నవీన్ మాదిగ పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కుల వివక్ష రూపాలు మారాయని, విద్యార్థులు సంకల్ప బలంతో ఆ సవాళ్లను అధిగమించాలని సూచించారు. మందకృష్ణ మాదిగ మూడు దశాబ్దాల పోరాట ఫలితంగా దక్కిన ఎస్సీ వర్గీకరణ 9!! రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించాలని కోరారు. మహనీయుల ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి ఎంఎస్ఎఫ్ లో భాగస్వామి కావాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆవునూరి ప్రభాకర్, ఖానాపూర్ లక్ష్మ ణ్, సడిమల శోభారాణి, బెజ్జంకి అనిల్, కనకం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

సోమిశెట్టి దశరథం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:

ఎన్‌హెచ్ఎం జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 29వ రోజుకు చేరింది. మంగళవారం వారి నిరసన దీక్షా శిబిరాన్ని ఏఐఎఫ్‌టీయూ (న్యూ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సోమిశెట్టి దశరథం సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్రంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సి ంగ్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు, ఇతర సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. మధ్యవర్తిత్వ ఏజెన్సీలను రద్దు చేసి, సమ్మె చేస్తున్న కార్మికులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరపాలని కోరారు. న్యాయమైన సమస్యలను పరిష్కరించకుంటే ప్రజలను సమీకరించి రాష్ట్రవ్యాప్త పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకుడు కొండ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు తాగునీటి వసతి కల్పించాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ప్రభుత్వం ఇల్లంతకుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించిన నేపథ్యంలో మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా యాదవ సంఘం సభ్యులు నూనె శ్రీనివాస్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు మాట్లాడుతూ వేసవి కాలం దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామాల్లో గత ప్రభుత్వం నిర్మించిన పశువుల నీటి తొట్లను శుభ్రపరచి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గొర్రెలు, ఆవులు, గేదెలకు నిరంతరం తాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల, జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రైతులు పొట్ల అంజయ్య, కొలుపుల రవీందర్, కొలుపుల సత్తయ్య, జెల్ల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వే పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ గడ్డము నగేష్

ముస్తాబాద్ ప్రభాత వార్త:



మొర్రాపూర్ గ్రామములో కొనసాగుతున్న రీ సర్వే భూముల కార్యక్రమములో భాగంగా మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ గడ్డము నగేష్ రీ సర్వే పనుల పురోగతిని, భూ వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీసర్వే కార్యక్రమములో రైతులందరూ అందు బాటులో ఉండి సర్వే సిబ్బందికి అవసరమైన భూ వివరాలను అందిస్తూ పూర్తి స్థాయిలో సహకరించాలని అదనపు కలెక్టర్ గడ్డము నగేష్ కోరారు. రీ సర్వే ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు రైతుల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమములో తహసిల్దార్ అబ్దుల్ ఫారూఖ్, గిర్దవర్ ప్రవీణ్, సర్వే సిబ్బంది, సంబంధిత రైతులు, అధికారులు పాల్గొన్నారు.

తక్కువ నీటి పంటల సాగుతోనే మేలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



యాసంగిలో ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరికి బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు సాగు చేయాలని అధికారులు సూచించారు. రేపాక రైతు వేదికలో మంగళవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. క్షేత్ర పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలని, తద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు మల్లేశం, కనకరాజు, మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ, ఎంపిడివో శశికళ, వ్యవసాయ అధికారి ప్రవీణ్, రెవెన్యూ అధికారి సురేష్, వివిధ శాఖల అధికారులు అఖిల్, అనుఎ మ, నగేష్, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

మండల యాదవ సంఘ కార్యవర్గానికి ఘన సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ గోపాల మండల యాదవ సంఘం కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్ మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో యాదవులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. యాదవ సంఘాలను బలోపేతం చేయడంతోపాటు అన్ని గ్రామాల యాదవులు ఐకమత్యంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు మల్లేశం, ఉపాధ్యక్షుడు రంజాన్, కోశాధికారి రాజశేఖర్, కార్యదర్శి జుర్రు రాజయ్య, సలహాదారు నక్క రవి, యాదవ సంఘం అధ్యక్షుడు లెంకలపల్లి మల్లేశం, ఉపాధ్యక్షుడు ఒగ్గు రాజేశం, సొసైటీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



పోషకాహారంతోనే పిల్లల సంపూర్ణ ఎదుగుదల

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని రేపాక అంగన్వాడీ కేంద్రంలోమంగళవారం పది నిమిషాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ..గర్భధారణ దశ నుంచి చిన్నారులకు రెండేళ్ల నిండే వరకు సరైన పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమన్నారు. పోషకాహారం తీసుకున్నప్పుడే పిల్లలు శారీర కంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని తెలిపారు. పోషకాహార లోపం ఉన్న చిన్నారులకు ప్రభుత్వం అందించే బాలామృతం ప్లస్‌ను తప్పనిసరిగా తినిపించాలని సూచించారు. చిన్నారులకు చిరుతిళ్లు, జంక్‌ఫుడ్ అలవాటు చేయవద్దని, చిన్న వయసు నుంచే సెల్‌ఫోన్లకు అలవాటు చేయడం వల్ల మానసిక ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరిం చారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. కేంద్రాల్లో ఆటపాటల ద్వారా చిన్నారులకు విద్యాబోధన చేయడంతో పాటు వారి మానసిక, శారీరక వికాసానికి అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శశికళ, గ్రామ సర్పంచ్ కాత మల్లేశం, వైద్యాధికారి ప్రేమ్ కుమార్, ఏపీఎం కుమార స్వామి, ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఉపాధ్యాయులు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో వరి కొనుగోలు కేంద్రాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని ప్యాక్స్ అధ్యక్షుడు ఊట్కూరు వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. మండలములోని పొత్తూరు, వ ల్లంపట్ల, ఓబులాపూర్, ం హీంఖానేపేట, పెద్దలింగాపూర్, రామాజీపేట, దాచారం, బోటిమీదిపల్లె, సిరికొండ, అనంతగిరి, వెంకట్రావుపల్లె గ్రామాల్లో మంగళవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయించే సమయంలో నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించి, అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలోజిల్లా మహిళా సంఘ అధ్యక్షులు కట్ట సౌమ్య, ఏ ఈ వో రవళి, సంఘ కార్యవర్గ సభ్యులు కేతిరెడ్డి నవీన్‌కుమార్‌రెడ్డి, అనిల్, ముక్కిస కేశవరెడ్డి, యాస తిరుపతి, జూవ బాల్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఏలేటి మాధవరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, ఆయా గ్రామాల సర్పంచులు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల పక్కా ప్రణాళిక రూపొందించాలి

పుష్కరాలు-2027 పనులు ప్రతిరోజు పరిశీలించాలి

క్షేత్రస్థాయిలో పరిశీలించి అవసరమైన శాశ్వత, తాత్కాలిక మోలిక సదుపాయాలను గుర్తించాలి

అన్ని శాఖలు మూడు రోజుల్లోగా నిర్ణీత నమూనాలో పనుల అంచనా ప్రతిపాదనలు సమర్పించాలి..

పార్కింగ్, షటిల్ బస్సులు, స్నాన ఘాట్లు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి..

గోదావరి పుష్కరాల వివిధ శాఖల పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





గోదావరి పుష్కరాలు -2027 ను దృష్టిలో ఉంచుకొని ధర్మపురి, ఇతర ప్రాంతాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్ల కోసం పక్కా ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎస్పీ అశోక్ కుమార్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్కరాల కోసం ఈ.వై. కన్సల్టెన్సీ, ఏజెన్సీస్ హైదరాబాద్ వారు రూపొందించిన ప్రాథమిక ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు,ఈ. వై. కన్సల్టెన్సీ, ఏజెన్సీస్ ప్రతినిధులు వివరించారు. జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, పుష్కరాలకు ఇంకా ఆరు నెలల సమయం మాత్రమే ఉన్నందున ప్రతి శాఖ తన పరిధిలో చేపట్టాల్సిన పనుల పై ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏజెన్సీస్ రూపొందించిన ప్రాథమిక ప్రణాళికను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులు, చేర్పులు చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించి, పుష్కరాల సమయంలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించాలని, ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ ప్రతిపాదించిన అంశాలతో పాటు అదనంగా అవసరమైన సదుపాయాలు, పనులను కూడా ప్రతిపాదించాలని తెలిపారు. గోదావరి పుష్కరాలు జరిగే ప్రాంతాలలో క్షేత్ర స్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తిస్థాయి ప్రణాళిక, ఖచ్చితమైన అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. వివిధ శాఖలకు సంబంధించిన పనుల ఎస్టిమేషన్లను మూడు రోజుల్లోగా నిర్ణీత నమూనా ఫారంలో సమర్పించాలని ఆదేశించారు. పుష్కరాల ఏర్పాట్లకు అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి పంపే ప్రతిపాదనలు, అంచనాలు కచ్చితంగా ఉండాలని, ఏదైనా అవసరమైన పనికి నిధుల ప్రతిపాదనలో లోపం జరిగితే పుష్కరాల నిర్వహణ మొత్తం ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు.భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి ధర్మపురి గోదావరి తీరంలో స్నాన ఘాట్లు, తాత్కాలిక మరుగుదొడ్లు, స్నానపు గదులు, దుస్తులు మార్చుకునే గదులు, మంచినీటి ట్యాపులు, పారిశుద్ధ్య సదుపాయాలు ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో గుర్తించాలని సూచించారు.భక్తుల రాకపోకలకు అనుగుణంగా తాత్కాలిక పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి, అక్కడి నుంచి స్నాన ఘాట్లు, ఆలయానికి చేరుకునేందుకు షటిల్ బస్సుల నిర్వహణపై స్పష్టమైన ప్రణాళిక రూపొం దించాలన్నారు. వాహనాల రాకపోకలు, పార్కింగ్, బస్సుల రాకపోకలు, భక్తుల నడక మార్గాలు పరస్పరం ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. 1,331.84 హెక్టార్లలో 9 జోన్లు, 20 సెక్టార్లుగా (వివిధ శాఖల) ప్రణాళిఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీ రూపొందించిన లేఅవుట్ ప్రణాళిక ప్రకారం ధర్మపురిలో మొత్తం 1,331.84 హెక్టార్ల పరిధిలో పుష్కరాల ఏర్పాట్లను ప్రతిపాదించారు. ఇందులో 9 కార్యాచరణ జోన్లు, 20 సెక్టార్లుగా విభజించి వివిధ శాఖలకు బాధ్యతలు కేటాయించేలా ప్రణాళిక రూపొందించారు.వసతి, బస్సులు, బస్‌స్టాండ్, అత్యవసర సేవలు, ఘాట్లు, మాస్టర్ కంట్రోల్ రూమ్, భక్తుల నడక మార్గాలు, ఆలయం, వీఐపీ, వీవీఐపీ ఏర్పాట్ల కోసం ప్రత్యేక జోన్లను ప్రతిపాదించారు. తాత్కాలిక ఏర్పాట్లలో భాగంగా సుమారు 161 హెక్టార్లలో పార్కింగ్, 33 హెక్టార్లలో టెంట్ సిటీ, 10 హెక్టార్లలో హోల్డింగ్ ప్రాంతాలు, 4 హెక్టార్లలో సాంస్కృతిక కార్యక్రమాల ప్రాంగణాలు, 2.5 హెక్టార్లలో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రాథమి కంగా ప్రతిపాదించారు.ధర్మపురిలో సుమారు 800 మీటర్ల మేర గోదావరి ఘాట్ల అభివృద్ధి, దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్లు, కేశఖండన కేంద్రాలు, ఘాట్ల సుందరీకరణ, బ్రహ్మ పుష్కర కుండ అభివృద్ధి, జీవవైవిధ్య పార్కు, చెరువుల పునరుజ్జీవనం, ప్రధాన కూడళ్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ, మార్కెట్ వీధుల అభివృద్ధి, బస్టాండ్ ఆధునీకరణ, ఆలయ పరిసరాల్లో భక్తులకు అనుకూలమైన వసతుల కల్పన వంటి ప్రతిపాదనలను ఏజెన్సీస్ వివరించింది.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ సూచించారు. వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ మళ్లింపు, పార్కింగ్ ప్రాంతాల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షించేందుకు అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, కీలక కూడళ్లు, ఘాట్లు, ఆలయ పరిసరాల్లో పోలీసు సిబ్బందిని నియమించడం, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ప్రసునాంబ, ఈ.వై. కన్సల్టెన్సీ ఏజెన్సీస్, ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం అందరిది .. దేవుడు అందరివాడు

సామాజిక సమరసత వేదిక విభాగ్ సంయోజక్ చిట్ల గంగాధర్.

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: దేవాలయం అందరిది... దేవుడు అందరివాడని, కుల వివక్ష కారణంగా దేవాలయ ప్రవేశం పై ఎలాంటి నిషేధం ఉండకూడదని సామాజిక సమరసత వేదిక విభాగ సంయోజక్ చిట్ల గంగాధర్ అన్నారు. జాతీయ దేవాలయ ప్రవేశ దినోత్సవం సందర్భంగా సామాజిక సమరసత వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధరూర్ క్యాంపు హౌసింగ్ బోర్డు లోని శక్తి గణపతి ఆలయ కమిటీ సభ్యుల సహకారంతో మంగళవారం దేవాలయ ప్రవేశ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ విభాగ్ సంయోజక్ చిట్ల గంగాధర్ మాట్లాడుతూ సమరసత వేదిక జగిత్యాల జిల్లాలో గత పది సంవత్సరాలుగా చేస్తున్న కార్యక్రమాలను, కుటుంబాల యొక్క ప్రాధాన్యతను వివరించారు. గతంలో అందరికీ దేవాలయ ప్రవేశం ఉండేది కాదని కేరళలో ట్రావెన్ కోర్ సంస్థానం మహారాజు తిరునాళ్ బలరామ వర్మ 1936 నవంబర్ 12న అందరికీ దేవాలయ ప్రవేశం కల్పిస్తూ ప్రకటన చేశాడని వివరించారు. కులం పుట్టుక ఆధారంగా దేవాలయ ప్రవేశానికి ఉన్న నిషేధం తొలగించే ఈ ప్రకటన ఒక చారిత్రాత్మకమైనదని అన్నారు. సామాజిక సమానత్వానికి హిందూ సమాజ ఐక్యతకు తోటి మనిషి పట్ల గౌరవానికి ఇది నిదర్శనమని అందుకే సమరసత వేదిక నవంబర్ 11, 12,13 తేదీలలో దేవాలయ ప్రవేశ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. సామాజిక కార్యక్రమాల్లో, దేవాలయాల్లో, గ్రామాల్లో ఎక్కడా కూడా కుల వివక్షత ఉండరాదని వేదకాలం నాటికి ఈ దేశంలో కుల వ్యవస్థ లేదని సామాజిక అవసరాలను తీర్చడానికి వృత్తులు ఏర్పడ్డాయని వృత్తుల ఆధారంగా కులం వచ్చిం దన్నారు. సమాజంలో అన్ని కులాలతో సంబంధాలు కలిగి ఉండాలని అందరూ కూడా పరస్పర విశ్వాసము సోదర భావంతో హిందూ సమాజ ఐక్యతకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సింహరాజు సూర్య నారాయణ, కార్యదర్శి సోమిరెడ్డి భూమిరెడ్డి, ప్రజా ప్రతినిధి సంపర్క్ విభాగ్ ప్రముకు వంగల భాస్కర చారి, అధ్యయన కమిటీ విభాగ ప్రముఖ బొట్ల రత్నయ్య, పట్టణ అధ్యక్షుడు ఇల్లెందుల పురుషోత్తం, ఆలయ కమిటీ సభ్యులు ఉప్పులేటి శ్రీనివాస్, పంతం లక్ష్మీనారాయణ, మధుసూదన్, చిట్ల మనోహర్ రెడ్డి కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.





జగిత్యాల వార్త

తండ్రిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాల పల్లి గ్రామానికి లైశెట్టి రాజయ్య (91అనే వృద్ధ తండ్రిని తన కొడుకు రాజ మొగిలి పోషణ, వైద్య ఖర్చులు పెట్టక కొట్టి ఇంట్లోంచి గెంటి వేసిండని జగిత్యాల జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు, న్యాయవాది హరి అశోక్ కుమార్ ను ఆశ్ర యించాడు. కాగా మంగళవారం సీనియర్ సిటిజెన్స్ ప్రతి నిధులతో వెళ్లి ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ తండ్రి సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం లో తన గోడు విలేకరులకు వినిపించారు.తన ఎకయిక కొడుకు రాజ మొగిలి నా బాగోగులు చూసుకుంటానని నమ్మించి తన పట్టా భూమి 1 ఎకరం 20 గుంటలు గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ చే యించుకున్నాడని నేను కాయ కష్టంతో జీవితావరాల కోసం దాచుకున్న 8 లక్షల 70 వేలు సైతం తీసుకొని నాకు తిండి పెట్టక అనారోగ్యం తో ఉన్నా కనికరం చూపక కొట్టి బలవంతంగా నేను కట్టిన నా ఇంట్లోంచి బలవంతంగా వెళ్ళ గొట్టాడని, నా కొడుకు నా ఇంటిలో నన్ను ఉంచుకొని నన్ను పోషిస్తూ ప్రతి నెలా రూ. 10 వేలు పోషణ వైద్య ఖర్చులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, నా కొడుకు కు నేను చేసిన 1ఎకరం 20 గుంట ల భూమి గిఫ్ట్ డీడ్ ను రద్దు చేసి నా పేరిట మార్పించాలని, నేను ఇచ్చిన 8 లక్షల 70 వేలు నాకు ఇప్పించాలని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించి ఆర్డీవోకు ఫిర్యాదు చేయగా తన కొడుకు పై , కేసు నమోదు చేశారని, ఎస్పీ కి సైతం ఫిర్యాదు చేస్తానని ఆ వృద్ధ తండ్రి విలేకరుల ముందు ఏడుస్తు చెప్పిండు. ఆ వృద్ధ తండ్రి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, చట్టం కాన్సిలియేషన్ అధికారులు పి. సి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, తదితరులున్నారు.

కొల్వాయి శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ నూతన పాలకమండలి ఏకగ్రీవ ఎన్నిక

చైర్మన్‌గా గుండా సురేష్, వైస్ చైర్మన్‌గా శ్రీరాముల మురళి.

బీర్ పూర్, ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా, బీర్‌పూర్ మండలం కొల్వాయి గ్రామంలోని ప్రసిద్ధ శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయం నూతన పాలక మండలిని గ్రామ పెద్దల సమక్షంలో అత్యంత ప్రశాంత వాతా వరణంలో ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. గతంలో ఆలయ అభివృద్ధికి ఎంతో నిస్వార్థంగా, విశేషంగా కృషి చేసిన గుండా సురేష్‌ను మరొకసారి దేవాలయ నూతన చైర్మన్‌గా, శ్రీరాముల మురళిని వైస్ చైర్మన్‌గా గ్రామస్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ గుండా సురేష్, వైస్ చైర్మన్ మురళి మాట్లాడుతూ.. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య ఆశీస్సులతో ఈ పవిత్ర ఆలయాన్ని మరింత దినదినాభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. గతంలో కంటే మిన్నగా ఆలయ సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో పని చేస్తామని తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల వసతులు మరియు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ గుండా సురేష్ మరియు వైస్ చైర్మన్ శ్రీరాముల మురళిలను గ్రామ సర్పంచ్ రంగు లక్ష్మణ్, ఉప సర్పంచ్ నాగరాజు మరియు గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వారి కృపతో కొల్వాయి గ్రామంలోని ఈ శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం మరింత ఆధ్యాత్మిక శోభతో, అశేష భక్తజన సందోహంతో వర్ధిల్లుతుందని ఈ సందర్భంగా అందరూ ఆకాంక్షించారు.



డంప్ యార్డ్ సమస్య మూడు ప్రధాన పార్టీల పాపమే

నగర ప్రజల ఆరోగ్యాలతో మూడుప్రధాన రాజకీయపార్టీలు చెలగాటమాడుతున్నాయి.

అధికారం మారుతోంది నాయకులు మారుతున్నారు. కరీంనగర్ ప్రజలకు డంపింగ్ యార్డ్ కష్టాలు మాత్రం తీరడం లేదు.

రీసైక్లింగ్ పేరుతో వ్యాపారాలు కాదు డంప్ యార్డ్‌కు శాశ్వత పరిష్కారం చూపించండి.

డంప్ యార్డ్ సమస్య పరిష్కారం దొరికే వరకు తెలంగాణ రక్షణ సేన పోరాటం చేస్తుంది

.గుంజపడుగు హరిప్రసాద్‌జిల్లా అధ్యక్షుడు తెలంగాణ రక్షణ సేన, కరీంనగర్

.కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ నగర పాలక సంస్థలో ఏళ్ల తరబడి అధికారాన్ని అనుభవించిన మూడు రాజకీయ పార్టీలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపలేక పోయాయని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ ఈరోజు జిల్లా పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు అన్నారు.కరీంనగర్ డంపింగ్ యార్డ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి, మొన్నటి వరకు నగర పాలక సంస్థలో అటు రాష్ట్రంలో అధికారాన్ని అనుభవించిన బీఆర్ఎస్ పార్టీకి కరీంనగర్ ప్రజల ఆరోగ్యం విషయం పట్టింపు లేదని ఈ కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు డంప్ యార్డ్ తరలింపు విషయంలో ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని తెలంగాణ రక్షణ సేన డిమాండ్ చేస్తుందని వారు అన్నారు.ఎన్నికలకు ముందు ఒక మాట ఎన్నికల తరువాత మరో మాట చెప్పడం ఈ మూడు పార్టీల నాయకులకు అలవాటుగా మారిందని వీళ్ళు కరీంనగర్ ప్రజలకు చేసిందేమిటో చెప్పాలి. ప్రజలు దుర్వాసనతో, కాలుష్యంతో, అనారోగ్య భయాలతో ఇబ్బందులు పడుతున్న వీరికి ఎందుకు ప్రజలు గుర్తుకు రావడం లేదు. డంప్ యార్డ్ సమస్యపై ఒకరిపై ఒకరు



ఆరోపణలు చేసుకోవడం కాదు, ప్రజలకు మీరు ముగ్గురు ప్రజా ప్రతినిధులుగా మీరు చూపించే పరిష్కారం ఎమిటో కరీంనగర్ నగర ప్రజలకు చెప్పాలి. చెత్త రీసైక్లింగ్ పేరుతో కోట్ల రూపాయలు ప్రజల డబ్బులను దోపిడీ చేసేందుకు అవకాశంగా మార్చు కోవాలని ప్రజల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసి కొందరి ప్రయోజనాలకు వేదికగా మార్చడాన్ని తెలంగాణ రక్షణ సేన చూస్తూ ఊరుకోదు.గతంలో బీఆర్ఎస్ పాలనలో కీలకంగా ఉన్న వ్యక్తులు నేడు బీజేపీ పార్టీలో ఉన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో డంప్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించలేదు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ సమస్యపై తీసుకున్న చర్యలు శూన్యం. స్వయంగా మంత్రి పొన్నం ప్రభాకర్ డంప్ యార్డ్ కు వెళ్ళి ప్రజలకు ఇచ్చిన హామీల కూడ అమలుకు నోచుకోలేదు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కేంద్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ కట్టర్ ను తెచ్చిన డంప్ యార్డ్ సమస్యకు పరిష్కారం దొరక లేదని. ఈ మూడు పార్టీల నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం విమర్శలు పక్కనపెట్టి ప్రజలకు సమాధానం చెప్పాలి. కరీంనగర్ ప్రజలకు కావలసింది రీసైక్లింగ్ కాదు. డంప్ యార్డ్ తరలింపు ద్వారా శాశ్వతమైన పరిష్కారం కావాలి.కరీంనగర్ ప్రజలు మీకు ఓట్లు వేసింది మీ రాజకీయ ఆధిపత్యం కోసం కాదని ఆరోగ్యంతో కూడిన అభివృద్ధి కొరకు మిమ్మల్ని ఎన్నుకున్నారని ప్రజల ఓట్లతో గెలిచి పదవులు అనుభవిస్తూ ప్రజల సమస్యలను గాలికి వదిలేస్తే ప్రజాక్షేత్రంలో మీకు తగిన గుణపాఠం తప్పదని డంప్ యార్డ్ సమస్య పరిష్కారమయ్యే వరకు తెలంగాణ రక్షణ సేన ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని పార్టీ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.



ఇస్కాన్ మందిరంలో II నవంబర్ నుంచి శ్రీమద్ భాగవత కథామృతం'ప్రవచనాలు.



కరీంనగర్ ప్రభాతవార్త

:ఇస్కాన్ శ్రీ శ్రీ రాధా గోవింద మందిరంలో ప్రతి ఏటా నిర్వహించే భాగవత ప్రవచనాలు నవంబర్ 11 నుంచి 17, 2026 వరకు పెద్ద ఎత్తున "శ్రీమద్!! భాగవత కథామృతం" పేరున ప్రవచనాలు నిర్వహిస్తున్నామని ఇస్కాన్ కరీంనగర్ మందిర నిర్వాహకులు నరహరి ప్రభుజీ అన్నారు. కరీంనగర్ ఇస్కాన్ మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో భాగంగా గోవర్ధన పూజ, గోపాష్టమి, గోమాత పూజ, భజనలు, సంకీర్తనలు, మహా ప్రసాద వితరణ నిర్వహిస్తామని తెలిపారు. కార్తీక్ మాస ప్రారంభ వేళ నిర్వహిస్తున్న ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాధా గోవిందుల ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇస్కాన్ మందిర కమిటీ బాధ్యులు కన్న కృష్ణ, డా ఎల్ రైజభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా నిర్వహిస్తున్న భాగవత సప్తాహంలో ఏడు రోజులు సాయంత్రం 6 గంటల నుంచి ప్రవచనాలు, దీపారాధనలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో కరీంనగర్ ఇస్కాన్ శ్రీ శ్రీ రాధా గోవింద మందిర నిర్మాణ కమిటీ అధ్యక్షులు కన్న కృష్ణ, ముఖ్య సలహాదారులు డా ఎల్ రాజభాస్కర్ రెడ్డి, కోచైర్మన్లు తుమ్మల రమేష్ రెడ్డి, డా బుర్ర మధుసూదన్ రెడ్డి, కొమురవెల్లి వెంకటేషం, రాళ్లబండి గోపాల్ రెడ్డి, ఇస్కాన్ మందిర భక్తులు పాల్గొన్నారు.

ఢిల్లీ పర్యటన అనుభవాలపై విద్యార్థులతో బండి సంజయ్ ముచ్చట్లు

రాజ్యసభ నుంచి ప్రధాని సంగ్రహాలయం వరకు విద్యార్థులకు మంత్రి ప్రశ్నలు

కష్టపడి చదవండి ఎంపీలుగా ఎదగండి: బండి సంజయ్

కరీంనగర్, ప్రభాతవార్త :

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను జగిత్యాల జిల్లా మల్యాల చౌరస్తాలోని శ్రీ ప్రతిభ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఉదయం కరీంనగర్‌లోని శ్రీ మహాశక్తి ఆలయం వద్ద కలిశారు. ఇటీవల బండి సంజయ్ సహకారంతో ఢిల్లీ, ఆగ్రా పర్యటనకు వెళ్లి వచ్చిన విద్యార్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పర్యటనలో విద్యార్థులకు భోజనం, వసతి, రవాణా సౌకర్యాలను బండి సంజయ్ కల్పించారు. పార్లమెంట్, ప్రధానమంత్రి సంగ్రహాలయం, ఆగ్రాతో పాటు పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించే అవకాశం కల్పించారు. పర్యటన విజయవంతంగా ముగించుకుని వచ్చిన విద్యార్థులు మంత్రిని కలిసి, ఆయన సహకారంతో ఎన్నో చారిత్రక ప్రదేశాలను చూడగలిగామని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో బండి సంజయ్ సరదాగా ముచ్చటించారు. ఢిల్లీ పర్యటనలో ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? భోజనం, వసతి, రవాణా సౌకర్యాలు ఎలా ఉన్నాయి? అంటూ ఆరా తీశారు. ఎలాంటి ఇబ్బందులు కలగలేదని, అన్ని సౌకర్యాలు బాగున్నాయని విద్యార్థులు సమాధానమిచ్చారు.రాజ్యసభకు ఎవరు వెళతారు..?ఢిల్లీ పర్యటనలో ఏం నేర్చుకున్నారు? పార్లమెంట్‌లో రాజ్యసభను చూశారా? ఆ సభకు ఎవరు ప్రాతినిధ్యం వహిస్తారు? రాజ్యసభ ఛైర్మన్ ఎవరు? ప్రధానమంత్రి సంగ్రహాలయంలో మిమ్మల్ని ఆకట్టుకున్న అంశాలేమిటి? ప్రధానితో ఫొటో దిగారా? అంటూ బండి సంజయ్ విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులు చిరునవ్వులతో సమాధానాలు



చెబుతూ తమ పర్యటన అనుభవాలను పంచుకున్నారు.కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలిఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఢిల్లీలోని తన అధికారిక నివాసం బాగుందని ఓ విద్యార్థి చెప్పడంతో ఆయన స్పందించారు. ప్రజలు ఓటేసి ఎంపీగా గెలిపించడం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేంద్ర మంత్రిగా అవకాశం కల్పించడం వల్లే అలాంటి అధికారిక నివాసంలో ఉండగలుగుతున్నానని వివరించారు.విద్యార్థులు కూడా కష్టపడి చదివి, భవిష్యత్తులో ప్రజలకు నిజాయితీగా సేవ చేస్తే ఎంపీలుగా ఎదిగే అవకాశం ఉంటుందని చెప్పారు. ముఖ్యంగా మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించే దిశగా ప్రధాని మోదీ చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని చదువులో రాణించి ప్రజాసేవలోకి రావాలని పిలుపునిచ్చారు.

అల్ఫోర్స్‌లో అలనాటి జ్ఞాపకాల సందడి

ఆకట్టుకున్న నాస్టాల్జియా వేడుకలు

తల్లిదండ్రుల నృత్యాలు, ఫ్యాషన్ ర్యాంప్ వాక్ ప్రత్యేక ఆకర్షణ

కరీంనగర్, ప్రభాతవార్త :

అలనాటి జీవనశైలి, సంప్రదాయాలు, సంస్కృతిని నేటి తరానికి పరిచయం చేస్తూ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ ప్రైమరీ క్యాంపస్ (ఎస్6)లో నిర్వహించిన 'నాస్టాల్జియా' వేడుకలు ఘనంగా జరిగాయి. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒకప్పటి ప్రజల జీవన విధానం, ఆహారపు అలవాట్లు, రవాణా, సమాచార వ్యవస్థలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయని తెలిపారు. బావి, చేతిపంపు, పాతకాలపు గృహోపకరణాలు, ఎస్టీడీ బూత్, ఉత్తరాల పెట్టె, ప్రాచీన నాణేలు, సైకిల్, ఎడ్లబండి, రేడియో, టేప్ రికార్డర్లను ప్రదర్శించడం ద్వారా ఆనాటి జ్ఞాపకాలను కళ్లకు కట్టారని కొనియాడారు.పాతకాలపు ఆహార



పదార్థాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాళ్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. 'డ్యాన్స్ త్రూ ద డికేడ్స్' కార్యక్రమంలో తల్లిదండ్రులు ప్రదర్శించిన రెట్రో, వింటేజ్ నృత్యాలు అలరించాయి. వింటేజ్ ఫ్యాషన్ ర్యాంప్ వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.పాతకాలపు జీవనశైలి, సంప్రదాయాలు, వినోదం, ఆహార సంస్కృతిని ఒకే వేదికపై ఆవిష్కరించిన పాఠశాల బృందాన్ని డాక్టర్ నరేందర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

ఘనంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ స్వర్ణలత దంపతుల వివాహ వార్షికోత్స వేడుకలు.

లయన్స్ క్లబ్, గౌరిశెట్టి చారిటబుల్ ఆద్వర్యంలో అన్నదాన వితరణ చేసిన మేయర్ దంపతులు

మేయర్ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన పాలకవర్గ సభ్యులు.

కరీంనగర్, ప్రభాతవార్త



నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ స్వర్ణలత దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు కరీంనగర్ లో ఘనంగా జరిగాయి. మంగళవారం నగరంలోని వెంకటేశ్వర టెంపుల్ చౌరస్తా లో లయన్స్ క్లబ్ కరీంనగర్ పౌండేషన్ ఆద్వర్యంలో వివాహ వార్షికోత్సవం సంధర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ దంపతులు తన చేతుల మీదుగా అన్నదాన వితరణ చేశారు. అనంతరం నగరంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో గౌరిశెట్టి మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో హాస్పిటల్ లో ఉండే రోగులు వారి బంధువులకు మేయర్ కొలగాని శ్రీనివాస్ స్వర్ణలత దంపతుల తమ చేతుల మీదుగా అన్నదానం చేశారు. అనంతరం లయన్స్ క్లబ్, గౌరిశెట్టి మెమోరియల్ ట్రస్ట్ సంస్థల నిర్వహాకులు మేయర్ దంపతులను గౌరవంగా సత్కరించి... వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మరో వైపు నగరంలోని తీగలగుట్ట పల్లి క్యాంపు కార్యాలయంలో మేయర్ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. పలువురు పాలకవర్గ సభ్యులు మేయర్ దంపతులను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి... శాలువాలతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త

బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా,న్యూఢిల్లీ సభ్యునిగా నియమితులైన ప్రముఖ న్యాయవాది అడ్వకేట్ జి. కిరణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన కిమ్స్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ పి.సాకేత్ రామారావు.

50!! ఫిట్మెంట్ తో పిఆర్సీ వెంటనే ప్రకటించాలి.

. టిపిటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కుమారస్వామి

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ రంగ సమస్యల సేకరణలో భాగంగా కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందుకుంట మండలాల్లో అన్ని పాఠశాలలు టిపిటీఎఫ్ ప్రధాన కార్యదర్శి పాక కుమారస్వామి బృందం మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ లోకం ఎదుర్కొంటున్న సమస్యలు పెండింగ్ డిఏలు, ఈ హెచ్ ఎస్ ఎంప్లాయ్ హెల్త్ స్కీంలోని లోపాలు తొందరగా పరిష్కరించి ఉపాధ్యాయులు అందరికీ హాస్పిటల్స్ లో నగదు రహిత చికిత్సలు అందుబాటులోకి తేవాలన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్స్ అన్ని వెంటనే మంజూరు చేయాలని సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని ఖాళీగా ఉన్న పీజీహెచ్ఎంలు, అన్ని రకాల క్యాడర్ లోని ప్రమోషన్లను తొందరగా చేపట్టాలని కుమారస్వామి డిమాండ్ చేశారు. సామాజిక ఆర్థిక అసమానతలను పెంచే ఎన్ ఈ పి 2020 నీ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అమలు చేయకుండా నిరోధించాలని టిపిటిఎఫ్ కోరుతున్నట్లు తెలిపారు. విద్యారంగంలో పాత ప్రభుత్వాలు చేసిన విధ్వంశాలను సరి చేయాల్సింది పోయి అవి అలా కొనసాగుతుండగానే కొత్త సర్కారు మరిన్ని కొత్త చిక్కులు కొని తెచ్చి పెడుతున్నదన్నారు. ప్రతి గ్రామపంచాయతీకి ఒక బడి ఉండాలని మూతపడిన ప్రతి పాఠశాలను తెరిపిస్తామని, రాష్ట్ర అవతరణ అనంతరం విధ్వంసాని గురైన విద్యను బాగు చేస్తామని, విద్యారంగానికి 15!! నిధులు



కేటాయిస్తామని ఇచ్చిన హామీలు, మాటలు నేడు అమలుకు నోచుకోకుండా పోతున్నవని, పదుల ఏళ్లుగా విద్యారంగానికి అరకోరగా కేటాయిస్తున్న నిధులు ఉపాధ్యాయుల కొరత మౌలిక సౌకర్యాల లేమి శాస్త్రీయమైన జీవో 25 ను అమలు చేయడం పర్యవేక్షణ అధికారుల పోస్టులు భర్తీ చేయకపోవడం తదితర కారణాలతో ప్రభుత్వ బడులపై విశ్వాసం కోల్పోయిన ప్రజలు తమ పిల్లలను పాఠశాలలో చేర్పించడం లేదన్న సత్యాన్ని పాలకులు గ్రహించడం లేదన్నారు. ప్రస్తుతం విద్యార్థులు లేరనే సాకుతో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల పాఠశాలలకే కుదిస్తామని వేదికలపై ప్రభుత్వ అధినేత మాట్లాడుతున్నారన్నారు. ఇది సరి అయినది కాదని తక్షణమే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పాఠశాలలకు అవసరమైన నిధులు కేటాయించాలని కుమారస్వామి బృందం పాఠశాలలు తిరుగుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మర్రి అవినాష్, జిల్లా కార్యదర్శి కోడిగూటి తిరుపతి, నాయకులు కొండపాక తిరుపతి, టిపిటిఎఫ్ జమ్మికుంట మండల అధ్యక్షులు, సీనియర్ టిపిటిఎఫ్ కార్యకర్త రామస్వామి లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహా సైకిల్ యాత్రను విజయవంతం చేసిన.రవీందర్ కు ఘన సన్మానం .



వీణవంక, ప్రభాత వార్త:

కాళేశ్వరం ప్రాజెక్టును నిరక్ష ్యం చేసి,రైతుల పంటలను ఎండబెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా,వెంటనే రైతులకు నీళ్లను మోటార్ల ద్వారా ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుడు బొడ్డు రవీందర్ గోదావరి తల్లి కన్నీ టి గోస పేరుతో మేడిగడ్డ నుండి మల్లన్న సాగర్ వరకు 400కి.మీ.చేపట్టి మహా సైకిల్ యాత్రలో విజయవంతం చేసుకొన్న సందర్భంగా మంగళవారం మండలములోని హిమ్మత్ నగర్ గ్రామానికి రాగా అదే గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గెల్లు రమేష్, వార్డు సభ్యుడు కర్ణకంటి నవ్య భాస్కర్ రెడ్డి నాయకులు ఉమ్మయ్య,శ్రీనివాస్ తో పాటు నాయకులు,రైతులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా క్రీడలకు చెల్పూర్ విద్యార్థి ఎంపిక



హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 12 నుండి 14వ తేదీ వరకు జనగామ జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా క్రీడలకు హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలోని పిఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివే సమ్మెట ప్రణయ్ ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఈ. అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ చిరుత శ్రీనివాస్ లు తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదివే ప్రణయ్ జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి ఎంపికయ్యాడని వారు తెలిపారు. ఎంపిక పట్ల గ్రామ సర్పంచ్ వి. కస్తూరి, తదితరులు అభినందించారు.

రసాయన ఎరువులు తగ్గించి... ఆరుతడి పంటలు సాగు చేయాలి

డీఏఓ ఛత్రునాయక్

సింగాపూర్ రైతు వేదికలో 'ఖేత్ బచావో అభియాన్' అవగాహన సదస్సు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ప్రస్తుత 'ఎల్ నినో' పరిస్థితుల దృష్ట్యా రైతులు యాసంగిలో వరి సాగుకు బదులుగా, తమ వద్ద ఉన్న సాగునీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటలు, కూరగాయల సాగును ఎంచుకోవాలని కరీంనగర్ జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) ఛత్రునాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని సింగాపూర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ, జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) సంయుక్త ఆధ్వర్యంలో 'ఖేత్ బచావో అభియాన్' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డీఏఓ మాట్లాడుతూ... నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రైతులు రసాయనాలు, కృత్రిమ ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలన్నారు. రైతులు సమగ్ర వ్యవసాయ విధానాన్ని పాటిస్తూ, కనీసం తమ కుటుంబ అవసరాల వరకైనా రసాయనాలు లేకుండా సేంద్రియ పద్ధతిలో ఆరోగ్యకరమైన పంటలను పండించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం హుజురాబాద్ ఏడీఏ జి. సునీత మాట్లాడుతూ... సమతుల్య ఎరువుల వాడకం, నీటి సంరక్షణతో పాటు సుస్థిర పోషక నిర్వహణ పద్ధతులు పాటిస్తూ సహజ వ్యవసాయాన్ని వేగవంతం చేయాలన్నారు. కేవీకే శాస్త్రవేత్త మహేష్ మాట్లాడుతూ... భావితరాలకు ఆరోగ్యకరమైన భూములను అందించడమే 'ఖేత్ బచావో అభియాన్' ముఖ్య ఉద్దేశమని తెలిపారు. యాసంగి సాగుకు ముందే నీటి



వనరులు, నేల స్వభావం, విత్తే సమయం, పంట కాలపరిమితిని అంచనా వేసుకొని అధికారుల సూచనల మేరకు పంటలను ఎంపిక చేసుకోవాలని వివరించారు.హుజురాబాద్ ఉద్యానవన అధికారి (హెచ్ఓ) మధులిక మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ సాగుపై ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, కూరగాయల సాగులో మెలకువలను వివరించారు. స్ప్రింక్లర్లు కావాల్సిన రైతులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని తమను సంప్రదించాలన్నారు. సింగాపూర్ పశువైద్యాధికారి డాక్టర్ విజేందర్ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో పశువుల మేత కొరత రాకుండా వీబీజీఆర్ఏఎంజీ పథకం కింద నాణ్యమైన పశుగ్రాస సాగుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని, ఆసక్తి గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ ఉప సర్పంచ్ పాకాల నారాయణ రెడ్డి, ఏఈఓలు నిఖిల్ కుమార్, సౌమ్య, సీఆర్పీలు, ఎఫ్పీఓ ప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

చెల్పూర్ ఉప సర్పంచ్‌పై 30 శాతం కమిషన్ ఆరోపణలు

విచారణ చేపట్టిన ఎంపీఓ మీడియా ఎదుట ఆధారాలు, ఆడియో రికార్డింగ్‌లు విడుదల చేసిన సర్పంచ్ కస్తూరి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామ ఉప సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్‌పై వచ్చిన కమిషన్ ఆరోపణలపై మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) మంగళవారం విచారణ చేపట్టారు. గ్రామ పాలకవర్గం ఆమోదించిన అభివృద్ధి పనుల బిల్లులపై సంతకాలు చేయాలంటే 30 శాతం కమిషన్ ఇవ్వాలని ఉప సర్పంచ్ డిమాండ్ చేస్తున్నారంటూ సర్పంచ్ వంతడుపుల కస్తూరి ఇటీవల జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీఓ గ్రామంలో విచారణ జరిపారు. ఈ విచారణలో వార్డు సభ్యులు పంజాల జ్యోతి, కంకల భాగ్యలక్షి ్మ, వేల్పుల సునీల్, అకినపెల్లి సమ్మయ్య, అంబాల భారతి, శనిగరం రాజు, ఎండి. రహిమొద్దిన్, పాకాల ప్రభాకర్ రెడ్డి పాల్గొని అధికారికి తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా



సమావేశంలో సర్పంచ్ వంతడుపుల కస్తూరి మాట్లాడుతూ... గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష ్యంతో పాలకవర్గం ఆమోదంతో అనేక పనులు చేపట్టామని, అయితే బిల్లులపై సంతకాలు చేసేందుకు ఉప సర్పంచ్ 30 శాతం కమిషన్ అడుగుతున్నారని ఆరోపించారు. కమిషన్ ఇవ్వకపోతే ఏ బిల్లుపైనా సంతకం చేయనని బెదిరిస్తూ కావాలనే జాప్యం చేస్తున్నారని, దీంతో బిల్లుల చెల్లింపులు నిలిచిపోయి తాను తీవ్ర మానసిక, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను ఆమె మీడియా ముందు ప్రదర్శించారు. అలాగే గతంలో ఉప సర్పంచ్ దళితవాడల ప్రజల పట్ల అవమానకరంగా మాట్లాడారంటూ ఓ ఆడియో రికార్డింగ్‌ను సర్పంచ్ విడుదల చేశారు. దళితవాడల్లో ఉన్నవారంటే తనకు నచ్చదని, కింద వాడ వాళ్లంటే ఎలర్జీ అని, ఉప సర్పంచ్ కాబట్టి భరిస్తున్నానని ఆ ఆడియోలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడినట్లు ఆమె తెలిపారు. గత పాలకవర్గ సమావేశంలోనూ కులం పేరుతో దూషించి ఉమ్మివేసిన ఘటనపై ఆయనపై ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన విషయాన్ని గుర్తు చేశారు. ఒకవైపు కుల వివక్ష చూపుతూ, మరోవైపు వ్యక్తిగత ప్రయోజనాల కోసం గ్రామ అభివృద్ధిని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని సర్పంచ్ ప్రశ్నించారు. తాను సమర్పించిన ఆధారాలను పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి ఉప సర్పంచ్‌పై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.

నక్క కార్తీక్ కు ఎల్ ఓ సి అందజేత



బోయిన్ పల్లి ప్రభాత వార్త

చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం మర్లపేట గ్రామానికి చెందిన నక్క కార్తీక్ అనారోగ్యం తో బాధపడుతున్న విషయం స్థానిక నాయకులు తెలుపగ వెంటనే స్పందించి హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల(5,00,000/) రూపాయల లివీది మంజూరు చేసి వారి కుటుంబ సభ్యులకు చొప్పదండి శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా.మేడిపల్లి సత్యం అందజేశారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు భీం రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఏఏంసి మాజీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,ఏఏంసి మాజీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుపుల ప్రవీణ్,బోయినపల్లి వార్డు సభ్యులు చౌదరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, స్నేహభావం పెరుగుతాయి

- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యాసంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి

- 70వ ఎస్ జీ ఎఫ్ జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు ప్రారంభం



పెద్దపల్లి, ప్రభాతవార్త: క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించి, దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దుతాయని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యాసంస్థల అధినేత దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. 70వ ఎస్ జీ ఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్-17 బాలబాలికల ఖో ఖో పోటీలను జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ షేక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థుల్లో స్నేహభావం పెంపొందడంతోపాటు క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి పోటీల్లో ప్రతిభ కనబరిచిన జట్టును ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపించనున్నట్లు ఎస్ జీ ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ నోడల్ ఆఫీసర్ శోభారాణి, పీఈటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేల్పుల సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, జావిద్, వెంకటేష్, కాజావి, బిట్ర శ్రీనివాస్, డాక్టర్ రవి, నవీన్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

జీవన్ జ్యోతి బీమాతో కుటుంబానికి ఆర్థిక భరోసా..

- బీమా పథకాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలి

- కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

- రూ.2 లక్షల పరిహారం అందజేసిన కౌన్సిలర్



సుల్తానాబాద్, ప్రభాతవార్త : ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకం ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని 3వ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన పెంచుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డుకు చెందిన బండారి రాజకుమార్ గత ఏడాది ఫిబ్రవరిలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన తల్లిదండ్రులైన బండారి మొండయ్య, పోషక్కలకు ఏకైక కుమారుడు. రాజకుమార్ సుల్తానాబాద్ భారతీయ స్టేట్ బ్యాంకులోని తన పొదుపు ఖాతా ద్వారా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకంలో సభ్యత్వం పొందారు. ఈ నేపథ్యంలో మంగళవారం బ్యాంకు అధికారులతో కలిసి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ మృతుడి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల బీమా పరిహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన బీమా పథకాలు సామాన్య కుటుంబాలకు ఎంతో ఉపయోగకరమని, కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆర్థికంగా అండగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి బీమా పథకాల్లో చేరి తమ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించుకోవాలని కోరారు.

సీఐపై సస్పెన్షన్ వేటు వేయాలి

- కమ్యూనిస్టు నాయకులపై దాడి చేశారంటూ ఆరోపణలు

- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాకు సీపీఐ నేతల ఫిర్యాదు



గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఎల్బీనగర్, తిలక్‌నగర్ ప్రాంతాల్లో చిరు వ్యాపారుల కోసం నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ల పనుల్లో జాప్యాన్ని నిరసిస్తూ చేపట్టిన ఆందోళన సందర్భంగా సీఐ తమపై దురుసుగా ప్రవర్తించి దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఈ మేరకు సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం నేతృత్వంలో నాయకులు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తాండ్ర సదానందం మాట్లాడుతూ చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని, షాపింగ్ కాంప్లెక్స్‌ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో అక్కడికి వచ్చిన సీఐ ఇంద్రసేనారెడ్డి నాయకుల పట్ల దురుసుగా వ్యవహరించారని, మెడలపై దాడి చేయడంతోపాటు దుస్తులు చించారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల పట్ల పోలీసులు గౌరవప్రదంగా వ్యవహరించాలని అన్నారు. నిరసనలో భాగంగా దిష్టిబొమ్మ దహనం చేసిన అంశంపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటే అభ్యంతరం లేదని, అయితే ఆ పేరుతో నాయకులపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. సీఐ వ్యవహారశైలిపై గతంలోనూ అభ్యంతరాలు వ్యక్తమయ్యాయని పేర్కొంటూ, స్థానిక ఎమ్మెల్యే మద్దతుతో నిబంధనలకు విరుద్ధంగా మూడేళ్లుగా ఒకేచోట కొనసాగుతున్నారంటూ ఆరోపించారు. దాడికి గురైన వారిలో దళిత నాయకులు ఉన్నందున ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సీఐ ఇంద్రసేనారెడ్డిపై చర్యలు తీసుకునే వరకు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని సదానందం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోషిక మోహన్, సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య, జిల్లా సమితి సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, రేణుకుంట్ల ప్రీతం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆసాల నవీన్ పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా యువత సన్మార్గంలో నడవాలి

- పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



పెద్దపల్లి, ప్రభాతవార్త: చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా యువత సన్మార్గంలో నడవాలని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. క్రీడలతో మంచి ఆరోగ్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన క్రికెట్ టోర్నీ కొనసాగుతుంది. కాంగ్రెస్ నాయకుడు కర్రే నరేష్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జూనియర్ కళాశాల మైదానంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం కరీంనగర్, వరంగల్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌కు ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ హాజర టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రహణా రావు జన్మదినం సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా టోర్నమెంట్ ఏర్పాటు చేసిన కర్రే నరేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. మ్యాచ్‌లో పాల్గొంటున్న కరీంనగర్, వరంగల్ జట్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు దొడ్డుపల్లి జగదీష్, నాంసాని శ్రీనివాస్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు రాధాస్వామి, రాజేష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఓదెలలో పండుగ ప్రత్యేక రైళ్ల హాల్టింగ్ కృషి చేయాలని ఎంపీకి వినతి



ఓదెల,ప్రభాతవార్త: సికింద్రాబాద్ నుంచి సిర్పూర్ కాగజ్‌నగర్ వరకు నడుస్తున్న పండుగ ప్రత్యేక రైళ్లు 07011--07012లకు ఓదెల రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణకు నాయకులు అల్లం సతీష్ వినతిపత్రం అందజేశారు. ఓదెల మండల ప్రజలు, ప్రయాణికుల సౌకర్యార్థం పండుగ ప్రత్యేక రైళ్లకు ఓదెల రైల్వే స్టేషన్‌లో హాల్టింగ్ కల్పిస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందని ఆయన ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ రైళ్లకు హాల్టింగ్ సౌకర్యం కల్పించడం ద్వారా స్థానిక ప్రజలకు, వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే ఉన్నతాధికారులతో మాట్లాడి ఓదెల రైల్వే స్టేషన్‌లో రైళ్ల హాల్టింగ్‌కు చర్యలు తీసుకోవాలని ఎంపీ గడ్డం వంశీకృష్ణను అల్లం సతీష్ కోరారు.

ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నాం

రైతులు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

మండలంలోని రుక్మాపూర్, చాకుంట, కొలిమికుంట, భూపాలపట్నం గ్రామాలలో చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి చొప్పదండి సింగిల్ విండో చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం మద్దతు ధరకు రైతుల నుండి ప్రతి గింజ కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, రైతుల కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిల్ విండో వైస్ చైర్మన్ నిజనపురం చందు, రుక్మాపూర్ సర్పంచ్ కర్రె ప్రేమలత శ్రీనివాస్, చాకుంట



సర్పంచ్ పురం మాధవి రాజేశం, కొలిమికుంట సర్పంచ్ చొక్కాల తిరుపతి, భూపాలపట్నం సర్పంచ్ మడిపెల్లి సంజీవ్, చొప్పదండి మున్సిపల్ చైర్మన్ వడ్నూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్మన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, మున్సిపల్ ఫోరం అధ్యక్షులు గుర్రం సుజీత్ రెడ్డి, కౌన్సిలర్స్ పిట్టల వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు మహేశుని సంధ్య మల్లేశం, పాక్స్ డైరెక్టర్స్ కొట్టె చందు, చొక్కల్ల కనకయ్య, గంకిడి కృష్ణారెడ్డి, గాండ్ల రాజయ్య, పూదరి సత్యం, మణిశంకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్యాక్స్ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి, సిబ్బంది నాయకులు ముద్దసాని రంగన్న, మునిగాల చందు, నెరుమట్ల మల్లేశం, పత్తిపాక నరేష్, ఉప సర్పంచులు కోటగిరి తిరుపతి, ఏముండ్ల చంద్రశేఖర్, పంజాల లక్ష్మణ్, పెద్ది రాజేందర్, నెరుమట్ల మోహన్, సోమిడి శ్రీనివాస్, నల్లాల అఖిల్ బండారి రాజేష్, నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం

రామడుగు, ప్రభాతవార్త

:చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు, పి ఏ సి ఎస్,ఐ కె పి, డి సి ఎం ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మంగళవారం రోజున సింగిల్ విండో చైర్మన్ కోల రమేష్, మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు, తాజా మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్ తో కలిసి కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు.చిప్పకుర్తి, లక్ష్మీపూర్, దత్తోజిపేట, వెంకటరావుపల్లి, గుండి, గోపాల్ రావుపేట, సర్వారెడ్డిపల్లి (గంగాధర మండలం), ముప్పిడిపల్లి (గంగాధర మండలం), తిర్మలాపూర్, రామచంద్రాపూర్, శ్రీరాములపల్లి గ్రామాల్లో కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతు సోదరులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా వడ్లను సకాలంలో, సక్రమంగా కొనుగోలు చేస్తామని, తూకంలో పారదర్శకత పాటిస్తామని, ప్రతి కేంద్రంలో గోనె సంచులు, టార్పాలిన్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించామని తెలిపారు. రైతులే తమ



ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దావా అనంతరెడ్డి, మల్లేశం, ఎడపల్లి, నరేందర్ రెడ్డి, కత్తి సమత మధు, మధుకర్ రెడ్డి, అంజలి రవిందర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి,చిలమల సుధాకర్, కరబుజ తిరుపతి, ఉప సర్పంచ్ లో ఫోరం అధ్యక్షులు కటుకం మనీష్, నాయకులు, రంగన్న, పంజాల శ్రీనివాస్ గౌడ్,అజయ్ ఆంజనేయులు,రాయుడు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పులో యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాల తొలగింపు

పాలకవర్గ నిర్ణయాన్ని స్వాగతిస్తున్న పట్టణ ప్రజలు

చొప్పదండి,ప్రభాతవార్త:

సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా రాష్ట్ర రహదారి వెంబడి ఉన్న నిర్మాణాలు రోడ్డు పైకి వచ్చిన వాటిని తొలగించేందుకు మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానంతో నిర్ణయం తీసుకోవడంతో కొందరు భవన యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వారి సొంత ఖర్చులతో తొలగించేందుకు ఒప్పుకోవడంతో అధికారులు పట్టణంలోని రోడ్డు పైకి వచ్చిన భవనాలు తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రహదారి 100 ఫీట్లు ఉండగా సెట్ బ్యాక్ తో సెంట్రల్ లైటింగ్ రోడ్డు నిర్మాణం తోలుతా 120 ఫీట్లకు ప్రతిపాదనలు చేసిన అనంతరం చాలా భవనాలు పోయే ప్రమాదం ఉన్న నేపథ్యంలో 110 ఫీట్లకు కుదించారు. అనంతరం కొందరు రాజకీయ నాయకులతో కుమ్మక్కై వారి భవనాలు పోతున్నాయి అన్న ఉద్దేశంతో అప్పటి పాలకవర్గం ద్వంద్వ ధోరణి అవలంబించడంతో అది కాస్త 100 ఫీట్లకు కుదించి సెంట్రల్ లైటింగ్ నిర్మాణం పనులను చేపట్టారు. ఈ క్రమంలో నిరుపేదల ఇళ్లను తొలగించిన అధికారులు అగ్రవర్ణాలకు చెందిన, పలుకుబడి ఉన్నవారికి చెందిన భవనాలను తొలగించలేదు. మరో ప్రక్క కొందరు కోర్టును ఆశ్రయించారు. దీంతో డ్రైనేజీ నిర్మాణం పనులు పలుచోట్ల ఆగిపోయాయి. రాష్ట్ర రహదారి వెంబడి నిర్మించిన యజమానులు కనీసం భవన నిర్మాణ నిబంధనలో ఐదు ఫీట్ల సెట్ బ్యాక్ ను వదిలిపెట్టి నిర్మించుకోవాల్సి ఉంటుంది. కానీ ఆ నిబంధనలు కూడా పాటించని కొందరు భవన నిర్మాణాలను రోడ్డుపైకి కట్టుకున్నారు. మరో ప్రక్క భవనాలు రోడ్డు పైకి వచ్చిన వాటిని తొలగించాల్సిందిగా ఆయా భవనాల యజమానులు లు



నోటీసులు జారీ చేశారు. స్వచ్ఛందంగా వారి స్వంత ఖర్చులతో తొలగించాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పట్టించుకోకపోవడంతో పాటు తొలగించలేదు. దీంతో గత మూడు సంవత్సరాలుగా రోడ్డు వెడల్పులు ఇబ్బందులు ఉండడంతోపాటు సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తికావడంలో నిర్మాణాలు అడ్డంకిగా మారాయి. దీంతో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్ల రి సరిత శ్రీనివాస్, పాలకవర్గం, కమిషనర్ నాగరాజు, టౌన్ ప్లానింగ్ అధికారి తేజస్వినిలు ప్రత్యేక చొరవ తీసుకుని భవన నిర్మాణ యజమానులతో సమావేశమై రోడ్డు వెడల్పులు ఆటంకంగా సొంత ఖర్చులతో తొలగించాల్సిందిగా కోరారు. దీంతో యజమానులు అంగీకరించడంతో మంగళవారం యుద్ధ ప్రాతిపదికన నిర్మాణాలను తొలగింపును చేపట్టారు. మిగతా భవన నిర్మాణాల యజమానులు కూడా ముందుకు వచ్చి వారి సొంత ఖర్చులతో తొలగించేందుకు సహకరించాలని కోరింది. లేనిపక్షంలో తొలగించని యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పాలకవర్గం పేర్కొంది. రోడ్డు వెడల్పు పనులను వేగవంతం చేసి పట్టణ ప్రజల సురక్షితమైన ప్రయాణానికి సౌకర్యం కల్పిస్తామని పాలకవర్గం పేర్కొంది.

ఊరు చివరన కస్తూర్బా,,,ఉలిక్కిపడ్డ బాలికలు

మల్యాల కస్తూర్బా లో షార్ట్ సర్క్యూట్ కలకలం

విద్యుత్ బోర్డు ల నుండి పొగలుకోతులు పాముల స్వైర విహారం

భయం గుప్పిట్లో విద్యార్థులు

మల్యాల, ప్రభాతవార్త;

ముందే ఊరికి చివరన, ఆపై దట్టమైన చెట్ల పొదలు, గుట్ట బోరు ప్రాంతంలో ఉమ్మల్యాల కస్తూర్బా పాఠశాల విద్యార్థులు పాములు కోతులు బెడదతో బిక్కుబిక్కుమంటున్నారు, దీనికి తోడు మంగళవారం సంభవించిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ షాక్ తో విద్యార్థులు మరింత భయాందోళన చెందుతున్నారు, విద్యార్థుల తరగతి గదిలో బోధన జరుగుతున్న సమయంలో, ఒక్కసారిగా గదుల్లో విద్యుత్ బోర్డుల వద్ద మంటలు, పొగలు వ్యాపించడంతో షాక్ కు గురయ్యారు, పలు గదులలో విద్యుత్ తీగల పైపుల, స్విచ్ బోర్డు ల నుండి పొగలు రావడంతో అయోమయానికి గురయ్యారు, ఈ సంఘటనలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు షార్ట్ సర్క్యూట్ కు గురై పాడై పోయినట్లు తెలిసింది, కాగా, కస్తూర్బా పాఠశాలకు సరఫరా అందిస్తున్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ వద్ద కోతుల గుంపు వచ్చి తీగలపై వేలాడడం వల్లనే షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది, ఈ



సంఘటన జరిగిన వెంటనే స్థానికులు హుటాహుటిన పాఠశాలకు పరిగెత్తి విద్యుత్ బోర్డు వద్ద చెలరేగిన మంటలు పొగలను మట్టి చెల్లి అదుపులోకి తీసుకొచ్చారు, అంతేకాకుండా, పాఠశాలకు చెందిన పలు విద్యుత్ బోర్డులను, ఫ్యాన్లు లైట్లను విద్యుత్ సిబ్బంది పరిశీలించి వాటి మరమ్మత్తు చేపట్టారు, సంఘటన విషయం తెలుసుకున్న మల్యాల ఎంఈఓ జయసింహారావు పాఠశాలను సందర్శించి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను పర్యవేక్షి ంచారు, ఇదిలా ఉండగా, కస్తూర్బా లో భద్రత కరువైందని కోతులు, పాముల బెడదతో విద్యార్థులు భయం భయంగా గడుపుతున్నా పట్టించుకోవడంలేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు, ఊరి చివరన ఉన్న ఈ పాఠశాల లో విద్యార్థులకు తగిన భద్రత రక్షణపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు,

చొప్పదండి వార్త

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో కాంస్య పతకం సాధించిన విద్యార్థి

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలంలోని తాటి పెళ్లి బాలికల గురుకుల పాఠశాల లో ఇంటర్ మొదటి సంవత్సరం కు చెందిన కె .శ్రావణి అనే విద్యార్థి ఇటీవరంగారెడ్డి జిల్లాలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అండర్ 19 కళాశాలల బాస్కెట్బాల్ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు లో తృతీయ స్థానం లో కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఈ సందర్భంగా, బాస్కెట్ బాల్ పోటీలలో ప్రతిభ చాటి పత కం సాధించిన సందర్భంగా విద్యార్థి శ్రావణి ని ప్రిన్సిపాల్ తో పాటు పిఈటి, ఉపాధ్యాయులు అభినందించారు,

మద్దుట్ల పాఠశాలలో సీసీ కెమెరాలు,హైమాస్ట్ లైట్లు ప్రారంభం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైట్ తోపాటు సీసీ కెమెరాలు మంగళవారం సర్పంచ్ సంకుర్తి తిరుపతి మండల విద్యాధికారి జయసింహారావుతో కలిసి ప్రారంభించారు, విద్యుత్ కాంతులతో పాటు సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల పాఠశాలకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, మాజీ ఎంపిటిసి శ్యాంసుందర్, పాఠశాల హెడ్మాస్టర్ అనిల్, జిపిఓ శంకర్, పంచాయతీ కార్యదర్శి ఆజేందర్, కరోబార్ పవన్ రావు, మ్యాక్స్ చైర్మన్ రవి, బిజెపి నాయకులు కరభుజ చంద్రశేఖర్ గౌడ్, మురళి, సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు,

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కొండగట్టు చందనోత్సవ ఆహ్వానం

మల్యాల, ప్రభాతవార్త;



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 15 నుండి నిర్వహించనున్న శ్రీ స్వామివారి చందనోత్స వ(చందనం తొలగింపు) మహా సంప్రోక్షణ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా కోరుతూ, మంగళవారం కొండగట్టు ఆలయ ఈవో అంజన రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు చిరంజీవి లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు, అంతేకాకుండా రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు కు కూడా ఈ సందర్భంగాఆహ్వాన పత్రిక ను అందజేసి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కోరారు,

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చూసుకోవాలి

బ్యాంకు మేనేజర్ విజయ్

చందుర్తి: ప్రభాతవార్త

తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గుడిసె విజయ్ అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో తెలంగాణా గ్రామీణ బ్యాంకు ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంకు సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ విజయ్ మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు. ఎల్.టి రుణాలు. పాడి గేదెల కొనుగోలు కోసం రుణాలు అందివ్వడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాలకు తక్కువ వడ్డీ పై 25 లక్షల వరకు రుణాలు. అలాగే ట్రాక్టర్, హార్వెస్టర్, జేసీబీ వాటిపై రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.,



రైతునేస్తాం వివిధ రకాల ఇన్సూరెన్స్ ల గురించి అవగాహన కల్పించారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కటకం మల్లేశం.బ్యాంకు సిబ్బంది సౌమ్య.అజయ్ సీఎస్ పి కవిత, సిఏ లు లావణ్య. అనురాధ లు రైతులు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర చెల్లించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

కోరేం సింగిల్ విండో చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

రైతులకు గిట్టుబాటు ధర చెల్లింపు తో పాటు, రైతుల అభ్యున్నతి కోసమే గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు కోరేం సింగిల్ విండో చైర్మన్ వన్నెల మమత రమణారెడ్డి తెలిపారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం కోరెం సింగిల్ విండో పరిధిలోని గ్రామాల్లో ఆమె ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం రైతులతో గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ మమత రమణారెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని ధాన్యం విక్రయించుకోవాలని కోరారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని కోరారు మన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎప్పుడు రైతుల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నారు ఈ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా 500 రూపాయల బోనస్తో వరి ధాన్యం కొలుగోలు చేస్తామని పేర్కొన్నారు . ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు



కొమ్మనబోయిన సువిన్ యాదవ్, సర్పంచులు జంగం అంజయ్య, మడ్లపల్లి తులసి గంగయ్య, జంపక మాధవి ఆనంద్, ఉప సర్పంచ్లు ఎర్రగడ్డం సామిరెడ్డి, గంగారెడ్డి, డైరెక్టర్లు ముడుపు మల్లారెడ్డి, ఒగ్గు లచ్చయ్య, సాయిళ్ళ రమేష్, కోరిపు శంకరయ్య, మర్లపల్లి సతీష్, పెద్ది అంజయ్య, ఉమెంతుల లత, జంగం పల్లవి, గోగురి అనంతరెడ్డి, కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, ధనుంజయ్, వెంకటేష్, ఎండి బాబు, నాగుల వంశీ, అమరిశెట్టి భూమిరెడ్డి, లక్ష్మారెడ్డి, జయంత్, పిఎసిసి కార్యదర్శి దిలీప్, కోరెం కార్యదర్శి బాలరాజు, సిబ్బంది అనిల్ పవన్ మనోజ్ రైతులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

యాసంగి పంటల సాగు పై రైతులకు అవగాహన

ఎల్ ని నో పట్ల అప్రమత్తంగా ఉండాలి

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం మూడపల్లి రైతు వేదికలో ఎల్నినో ప్రభావం నేపథ్యంలో యాసంగి సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు మాట్లాడుతూ నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరమున్న పంటల సాగుపై పునరాలోచించాలని, పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో క్రాప్ హాలిడే అంశాన్ని పరిశీలించాలన్నారు.అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు.వరి లో పంట అవశేషాలని కాల్చవద్దని, వాటిని భూమిలోనే కలియదున్నడం ద్వారా సేంద్రియ కార్బనం



పెరుగుతుందని తెలిపారు.వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పంట సాగు చేసి లాభాలు పొందాలని సూచించారుఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి. గ్రామ సర్పంచ్ గారు చిలుక మల్లీశ్వరి. ఎంపీడీఓ రాధ.మండల పశువైద్య అధికారి అభిలాష్ విద్యుత్ శాఖ పృథ్వీ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ విద్యుత్, ,ఏపిఓ రాజయ్య. రైతులు పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌పై ఉత్కం!

19తో ముగియనున్న పదవీకాలం.. ఎస్టీ మహిళకు రిజర్వేషన్

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ పదవీకాలం ఈ నెల 19తో ముగియనుంది. తదుపరి పాలకవర్గంలో చైర్మన్ పదవి ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన మహిళకు రిజర్వ్ అయినట్లు సమాచారం. దీంతో ఈ పదవి ఎవరిని వరించనుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.స్థానికంగా ఎస్టీ మహిళా నాయకులు ఎవరెవరు ఉన్నారు? అధికార పార్టీ అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పించనుంది? ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిర్ణయం ఎలా ఉండనుంది? అనే అంశాలపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో ఏఎంసీ తదుపరి చైర్మన్ ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.మరో ఆరు నెలలు పొడిగిస్తారా?ఇదిలా ఉండగా, ప్రస్తుత



పాలకవర్గం మరో ఆరు నెలల పాటు పదవీకాలాన్ని పొడిగించాలని కోరుతున్నట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు ప్రస్తుత పాలకవర్గం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. అయితే పదవీకాలం పొడిగింపుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి స్పష్టత లేదు.ఒకవైపు కొత్త పాలకవర్గం ఏర్పాటుపై ఆశావహులు ఎదురుచూస్తుండగా, మరోవైపు ప్రస్తుత పాలకవర్గం కొనసాగింపుపై చర్చ సాగుతోంది. ప్రస్తుత పాలకవర్గానికే మరో ఆరు నెలలు అవకాశం కల్పిస్తారా? లేక కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తారా? అన్నది ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తీసుకోనున్న నిర్ణయంపై రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి.

పోషకాహార లోపం నివారణకే ప్రాధాన్యం

చిన్నారుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి ఎంపీడీవో రాధ

చందుర్తి : ప్రభాతవార్త

చిన్నారులలో పోషకాహార లోపంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చందుర్తి ఎంపీడీవో రాధ అన్నారు. చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో 'మంగళవారం 10 నిమిషాలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధ మాట్లాడుతూ గ్రామంలో పోషకాహార లోపంతో బాధపడుతున్న పిల్లలను ముందస్తుగానే గుర్తించి, వారికి తగిన జాగ్రత్తలు అందించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సమతుల్య పోషకాహారంతోనే చిన్నారుల శారీరక, మానసిక పెరుగుదల సాధ్యమవుతుందని, గర్భిణులు, బాలింతలు, తల్లులు. కిశోర బాలికలు



క్రమం తప్పకుండా పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక కార్య రవీందర్ రెడ్డి.ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ. సర్పంచ్ శోభారాణి. అంగన్వాడి ఉపాధ్యాయులు జ్యోతి. రమాదేవి మహిళలు పాల్గొన్నారు.

వేములవాడ వార్త

బోయిన్ పల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ మేరకు బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు, కేసు డైరీలు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రతి కేసులో నిబంధనల ప్రకారం సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ వారి సమస్యలపై తక్షణమే స్పందించాలన్నారు. నేర నియంత్రణకు పెట్రోలింగ్, రాత్రి గస్తీ ముమ్మరం చేయాలని, రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎస్పీ వెంట సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో మొక్క ను నాటిన విద్యార్థిని

బోయిన్ పల్లి ప్రభాత వార్త



పుట్టిన రోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని ఇంటి ఆవరణలో మొక్క ను విద్యార్థిని గుంటి అభిజ్ఞ నాటారు.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండల కేంద్రంలోనీ తన పుట్టినరోజు పురస్కరించుకొని వారి ఇంటి ఆవరణలో మొక్క నాటిన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్ లతశ్రీ కుమార్తె విద్యార్థిని గుంటి అభిజ్ఞ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని నా ప్రతి పుట్టిన రోజు సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలుపుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలు నాటాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల తాజా మాజీ కోఆప్షన్ మహమ్మద్ అజ్జు మాజీ సర్పంచుల పోరం రాష్ట్ర అధ్యక్షులు అక్కనేపల్లి కర్ణాకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం సాగర్ మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పద్మశాలి కులస్తుల ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సువీన్ యాదవ్,సర్పంచ్ నల్ల మోహన్, బోయిని ఎల్లేష్,ప్రవీణ్,ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్ గౌడ్, పలువురు పద్మశాలి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మంథని పట్టణంలో రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలి

రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపు పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

మంథని ప్రభాతవార్త:

గోదావరి పుష్కరాల దృష్ట్యా మంథని పట్టణంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ, విస్తరణ పనులను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం అయన మంథని మున్సిపల్ పరిధిలోని మంథని-గోదావరిఖని రహదారి నిర్మాణ పనులను, పుష్కర ఘాట్ సమీపంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, మహాలక్ష్మి ఆలయ రోడ్డు విస్తరణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మంథని పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తరలించే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ



వహించి, రోడ్డు విస్తరణ పనులకు ఆటంకాలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మంథని-గోదావరిఖని రహదారి, పుష్కర ఘాట్ సమీపంలోని రోడ్డు నిర్మాణ పనులు, మహాలక్షి మ్మ ఆలయ రోడ్డు విస్తరణ పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు.ప్రజలకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణ, విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.ఈ పర్యటనలో మంథని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్.ఈ గంగాధర్, మున్సిపల్ కమిషనర్ మనోహర్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ పథకంపై అవగాహన

మంథని ప్రభాతవార్త:

పీఎం సూర్యగ్రహ పథకం పైన పట్టణ ప్రజలకు టీజీఎన్ పీడీసీఎల్ , టిజిఆర్ఈడిసిఓ వెండర్స్ సంయుక్త ఆధ్వర్యంలో కేంద్ర నూతన పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (మార్గదర్శకాల మేరకు సోలార్ విద్యుత్ పై మంగళవారం మునిసిపల్ కార్యాలయం లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సౌర విద్యుత్ వినియోగం, రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎస్ ఈ గంగాధర్ మాట్లాడుతూ, గృహ అవసరాల కోసం సౌర విద్యుత్‌ను వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు.డి ఎమ్ మనోహర్ మాట్లాడుతూ, పీఎం సూర్య ఘర్ పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వివరాలను ప్రజలకు వివరించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబం ఈ సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మున్సిపాలిటీలో ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థల ఏర్పాటు, ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణ సదుపాయాలు, పీఎం సూర్య ఘర్ పథకం ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడం, అలాగే పర్యావరణహితమైన పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని



ప్రోత్సహించలన్నారు అలాగే ప్రతి ఒక్కరు సోలార్ పవర్ విద్యుత్తు ఏర్పాటుకు స్వచ్ఛాదంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు . పీఎం సూర్య ఘర్ పథకం మార్గదర్శకాల ప్రకారం 3 కె వి వరకు సోలార్ వ్యవస్థల ఏర్పాటుకు, రూ. 2 లక్షల వరకు రుణ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు. అలాగే పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా లభించే వివిధ ప్రయోజనాలను ప్రజలకు వివరించి, అర్హత కలిగిన వారు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కమిషనర్ మనోహర్, పాలక వర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఐలి ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, విద్యుత్ నియత్రణ కమిటి అధ్యక్షులు శశి బూషన్ కాచే, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, అధికారులు , సోలార్ వెండర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నూతన రోడ్ల విస్తరణ , సైడ్ డ్రైన్ల నిర్మాణ పనుల పర్యవేక్షణ

మంథని ప్రభాతవార్త:

మంథని పట్టణ అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక సహకారంతో డీఏంఎఫ్టి నిధులు రూ.90లక్షల రూపాయలతో కన్యకాపరమేశ్వరి దేవాలయం నుంచి ప్రణవి కాలేజ్ వరకు నూతన రోడ్లు మరియు సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ప్రారంభమైన అభివృద్ధి పనులను మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకల సౌకర్యం మెరుగుపడటంతో పాటు, మురుగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుందన్నారు .ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ పలు



అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ , మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , నాయకులు జంబోజు సమ్మయ్య , ఎల్లెంకి వంశీధర్, మున్సిపల్ అధికారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సబ్ స్టేషన్ ను పరిశీలించిన ఎస్ఈ గంగాధర్

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ఎన్పీడీసీఎల్ పెద్దపల్లి ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ మంగళవారం పరిశీలించారు. 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.2 కోట్లతో 5 ఏంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయగా ఈ పనులను పరిశీలించారు. 5 ఏంవిఏ పవర్ ట్రాన్స్ ఫార్మర్ కు రూ.1.12 కోట్లు ఖర్చు అవుతుండగా, మిగతా డబ్బులతో లైన్ బ్రేకర్ లు, 33 కెవి బస్సెస్, తదితర పనులకు మొత్తం సుమారు రూ.2 కోట్లు అవుతున్నాఈ పనులను ప్రారంభించారు. మెరుగైన, నాణ్యమైన విద్యుత్ కోసమే ఇప్పుడు ఉన్న 5 ఏంఏ ట్రాన్స్ఫార్మర్ కు అదనంగా మరో 5ఏంఏ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మంథని ఆపరేషన్స్ డిఈ వెగ్గలం ప్రభాకర్, ఏంఆర్ టి



డిఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ రాజమల్లు, ఐఏం గ్రేడ్1 రాజలింగు, ఎస్ఎల్ఐ మోలానా, లైన్ ఇన్స్పెక్టర్ ఉదుత భూమయ్య, లైన్ మెన్ బంగారు శివకుమార్, జెఎల్ఏం ఈశ్వరోజు ప్రభాకర్, ఆపరేటర్ సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త

ప్రజావాణి దరఖాస్తులపై రెవెన్యూ అధికారుల నుంచి స్పందన కరువు

ఓడేడు సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి

రహదారి, స్మశానవాటిక, సీలింగ్ భూములకు హద్దులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

ముత్తారం, ప్రభాతవార్త:

ఓడేడు గ్రామానికి సంబంధించిన భూ సమస్యలపై ప్రజావాణిలో అందించిన దరఖాస్తుల విషయంలో రెవెన్యూ అధికారులు స్పందించడం కరువయ్యిందని సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి ఒక ప్రకనటలో విమర్శించారు. కాల్వపల్లికి వెళ్లే దారి ఆక్రమణకు గురవుతున్నందున దానికి హద్దులు నిర్ణయించాలని కోరినట్లు తెలిపారు. గ్రామ స్మశానవాటిక స్థలం అన్యాక్రాంతం కాకుండా చుట్టూ సరిహద్దులు ఏర్పాటు చేయాలని కూడా దరఖాస్తు చేసినట్లు వివరించారు. గ్రామ శివారులోని సర్వే నంబర్ 402లో మొత్తం 61 ఎకరాల సీలింగ్ భూమి ఉందని, ఈ భూమిని నిషేధిత జాబితాలో ఉంచినప్పటికీ ప్రస్తుత కలెక్టర్ 30 ఎకరాలను ఆ జాబితా నుంచి తొలగించి పట్టా చేసుకునేందుకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు. మిగిలిన అంశాలతో పాటు మొత్తం 61 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో కొనసాగిస్తూ సర్వే చేయించి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు. ఆ స్థలంలో పీవో భవనం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి భూమి కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్‌తో కలిసి ఈ సమస్యల పరిష్కారం కోసం పలుమార్లు ప్రజావాణిలో వినతులు అందించినా సంబంధిత రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసిన మహిళా సర్పంచ్, ఉప సర్పంచ్‌కే స్పందన లభించకపోతే సామాన్య ప్రజల గోడును అధికారులు ఏ విధంగా పట్టించుకుంటారని కవిత ప్రశ్నించారు.

మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మావోయిస్టు అగ్రనేతలు

రామగిరి ప్రభాతవార్త



రామగిరి మండలం రామాయపల్లి (బుధవారం పేట) గ్రామానికి చెందిన మాజీ మావోయిస్టు ఆరెల్లి కొమురయ్య గౌడ్ తల్లి ఆరెల్లి గట్టుమల్లు ఇటీవల మృతి చెందడంతో మాజీ మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యులు తిప్పిని తిరుపతి అలియాస్ దేవుజీ, మల్లా రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్ (సత్తన్న), సికాస వ్యవస్థాపకులు హుస్సేన్ అలియాస్ శంకరన్న మంగళవారం ఆరెల్లి కొమురయ్య గౌడ్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరెల్లి గట్టుమల్లు మృతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాతృమూర్తిని కోల్పోయి విషాదంలో ఉన్న ఆరెల్లి కొమురయ్య, భార్య మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్కను వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు.

ప్రకృతి సేద్య విధానంలో సాగు చేస్తున్న దేశవాళీ వరి విత్తన సాగును పరిశీలించిన శాస్త్రవేత్తలు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో ప్రకృతి సేద్య విధానంలో సాగు చేస్తున్న దేశవాళీ వరి విత్తన సాగును భారతీయ వరి పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తల బృందం మంగళవారం పరిశీలించారు. అత్యంత అరుదుగా ఉండే దేశీయ రకాలను జాగ్రత్తగా సాగు చేస్తున్న రైతు యాదగిరి శ్రీనివాస్ ను ప్రత్యేకంగా అభినందించారు.భవిష్యత్తు తరాలకు జన్యు వైవిధ్యమైన వరి విత్తనాలను అందించాలంటే కేవలం పురాతన దేశీయ పంగడాలతోనే సాధ్యమవుతుందని ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ అరవింద్ అన్నారు. తెలంగాణలోని దేశీయ రకాలు సాగు చేస్తున్న రైతులు అందరిలో వివిధమైన సంరక్షణకు పాటుపడుతున్న రైతులకు తోడ్పాటు అందించేందుకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఇటువంటి రకాల సాగును శాస్త్రీయ పద్ధతిలో చేయకపోతే అంతరించి పోతాయని భవిష్యత్ తరాలకు కొత్త రకమైన అధిక పోషకాలను కలిగి ఉండే రకాలను రూపొందించుటకు విత్తనాలే మూలాధారంగా ఉంటాయని తెలిపారు.క్షేత్ర సందర్శనలో డి ఆర్ ఆర్ శాస్త్రవేత్తలు తోపాటు గ్రామ సర్పంచ్ రేండ్ల శారద మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

తెలంగాణ జాతి గీతం అందించిన అందెశ్రీకి ఘన నివాళి

కవి చెన్నాడి వెంకటరమణారావు ఆధ్వర్యంలో నివాళులర్పణ

గొల్లపల్లి, నవంబర్ 10 (ప్రభాతవార్త)

:ప్రముఖ కవి, గాయకుడు, తెలంగాణ రాష్ట్రానికి జాతి గీతం అందించిన అందెశ్రీ వర్ధంతి సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనంలో ఘనంగా నివాళులర్పించారు. కవి చెన్నాడి వెంకటరమణారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి, పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అందెశ్రీ తన కలం, గళం ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని కొనియాడారు. ఆయన రచించిన గేయాలు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని, పోరాట స్ఫూర్తిని ప్రతిబింబించాయని పేర్కొన్నారు. ముఖ్యంగా ఖిజయ జయహే తెలంగాణఖి గేయం రచించి తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో అందెశ్రీ స్థానం చిరస్మరణీయమని, ఆయన సాహిత్య సేవలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఉప సర్పంచ్ గురిజేల బుచ్చిరెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి చిర్ర దిలీప్,మండల అధ్యక్షులు రాపల్లి గంగన్న, అంబేద్కర్ యువజన సంఘం (మాదిగ) అధ్యక్షులు జేరిపోతుల నరేష్, ఉపాధ్యక్షులు జంగిలి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, గ్రామస్తులు తాడూరు వంశీకృష్ణ, రమేష్, నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



నీటి సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకోవాలి.

ధర్మపురి, ప్రభాతవార్త

ఎల్ నినో ప్రభావంతో మంచినీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని, ముందు జాగ్రత్తగా నీటి సమస్యను అధిగమించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డీఎవో భాస్కర్ అన్నారు. ధర్మపురి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్, అధికారులు కలిసి ఒక కమిటీ లాగా ఏర్పాటు చేసుకొని నీటి సమస్య పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని సూచించారు. పంటల సాగు పట్ల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, పిఆర్ డి ఈ ఈ గోపాల్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాసారపు బాలగౌడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



శంకర్రావుపేటలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

నిరుపేదల కళ్లలో కొత్త వెలుగులు నింపడమే లయన్స్ క్లబ్ లక్ష్యం: అధ్యక్షులు బొమ్మన కుమార్

గొల్లపల్లి, నవంబర్ 10 (ప్రభాతవార్త)

:ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిరుపేదలు ఎవరూ కంటి చూపును కోల్పోకూడదనే సంకల్పంతో లయన్స్ క్లబ్ గొల్లపల్లి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొమ్మన కుమార్ తెలిపారు. లయన్స్ క్లబ్ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి సౌజన్యంతో మండలంలోని శంకర్రావుపేట గ్రామంలో మంగళవారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరానికి శంకర్రావుపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి వృద్ధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. ప్రోగ్రామింగ్ చైర్మన్, సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గోలి గంగారెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు బొమ్మన కుమార్ రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు.వైద్య నిపుణులు నిర్వహించిన పరీక్షల అనంతరం కంటి చికిత్స అవసరమైన 34 మందిని గుర్తించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. శిబిరానికి వచ్చిన రోగులు, వారి సహాయకులకు సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి భోజన వసతులు కల్పించారు.ఈ సందర్భంగా బొమ్మన కుమార్ మాట్లాడుతూ.. పేదరికం కారణంగా ఎవరికీ కంటి చూపు దూరం కాకూడదని, నిరుపేదల జీవితాల్లో అంధకారాన్ని తొలగించి వారి కళ్లలో కొత్త వెలుగులు నింపడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలను ఉచితంగా అందించేందుకు భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవకులు ఎడమల భోజేందర్ రెడ్డి, సర్పంచ్ గోలి గంగారెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం రంజిత్ రెడ్డి, కంటి వైద్య నిపుణులు భాస్కర్ మడేకర్, లయన్ చిదుర సురేష్, మాజీ సర్పంచులు బలభక్తుల కిషన్, తిరుపతి రెడ్డి, నాయకులు అవారి చందు, గంగరాజం, లయన్స్ క్లబ్ కోశాధికారి సట్ట సురేష్, పూర్వ ప్రధాన కార్యదర్శి సాయిని నరహరి, వెంకటస్వామి, ఆసుపత్రి టెక్నీషియన్ చింతల ప్రభాకర్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్రస్థాయి క్రీడాలకు విద్యార్థిని వనాలిక ఎంపిక

మానకొండూరు: ప్రభాత వార్త:

మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థిని వనాలిక రాష్ట్రస్థాయి సెపక్ తక్రా క్రీడా పోటీలకు ఎంపికైంది. ఈ నెల 12న జనగామ జిల్లాలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీల్లో ఆమె పాల్గొననుంది.నవంబర్ 2న, కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్14 బాలికల సెపక్ తక్రా పోటీల్లో వనాలిక ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ సుమన్, ఫిజికల్ డైరెక్టర్ విశ్వవర్ధన్‌తో పాటు దేవంపల్లి గ్రామస్తులు విద్యార్థినిని అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబరిచి విజయం సాధించాలని ఆకాంక్షించారు.



వెల్దిలో శతాధిక వృద్ధుడి మృతి

.మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన కనకం నర్సయ్య (107) శతాధిక వృద్ధుడు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.కనకం నర్సయ్య వెల్ది గ్రామ పంచాయతీ కార్యాలయం ఏర్పడ్డాక మొదటి జిపి కార్మికుడిగా, 35 ఏళ్ల పైగా గ్రామానికి సేవలు అందించారు.మృతుడి నర్సయ్యకుముగ్గురు కుమారులు, నలుగురు కూతుర్లు ఉన్నారు. వారి సంతానం మనవళ్లు, మనవరాలు అందరూ 45 మంది ఉన్నట్లు తెలిపారు.భార్య కొమురమ్మ గత కొన్ని ఏళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో వృద్ధాప్యంలో ఉన్న తండ్రినర్సయ్య నుకుమారులే బాగోగులు చూసుకుంటూ సేవలందించారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు ఎంచాలకిషన్‌రావు,ఉప సర్పంచ్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి పెద్ద కుమారుడు దుబాయ్ నుండి రాగానే బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



ధర్మపురి వార్త

తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆశావర్కర్లు వినతి

ధర్మపురి ,ప్రభాతవార్త



తమసమస్యలు పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ, ఆశా వర్కర్లు మంగళవారం ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల ప్రభుత్వం 18 వేల జీతం నిర్ణయించాలని అదేవిధంగా రూ.50 లక్షల ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని 50వేల మట్టి ఖర్చులు అందించాలని డిమాండ్ చేశారు. ఐదు లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ తో పాటు సగం పెన్షన్ అందించాలని ప్రతి ఆదివారం పండుగలకు సెలవులు ఇవ్వాలని సంవత్సరంలో 20 రోజులు క్యాజువల్ లీవ్స్ వర్తింపజేయాలని ఏఎన్ఎం జిఎన్ఎమ్ ట్రైనింగ్ చేసిన వారికి ప్రమోషన్స్ కల్పించాలని రెండు పిఆర్సి లతో 30 వేల కనీస వేతనం అందిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించి రెండు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి జ్యోతి,సులోచన,విజయ,సరస్వతి, తదితరులు పాల్గొన్నారు

దివ్యాంగులకు త్రీ వీలర్ స్కూటీల పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి మండలం నేరేళ్ల గ్రామానికి చెందిన దివ్యాంగులు మంద సునీత, పాదం పెద్ద మీనయ్యలకు ప్రభుత్వం మంజూరు చేసిన త్రీ వీలర్ స్కూటీలను మంగళవారం గ్రామ సర్పంచ్ కాసారపు బాలగౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా స్వతంత్రంగా జీవించేందుకు ప్రభుత్వం ఈ వాహనాలను అందిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎస్సీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారం అందించారని తెలిపారు.స్కూటీలను సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసారపు కొమురయ్య,స్థానిక నాయకులు జంజూరి అశోక్, బైరి గణేష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బెంచీల వితరణ

వృద్ధులు, దివ్యాంగులు, రోగుల సౌకర్యార్థం చిర్ర దిలీప్ సేవా కార్యక్రమం

గొల్లపల్లి, నవంబర్ 10 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నిత్యం వైద్య చికిత్సల కోసం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, రోగులు కూర్చునేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన మండల కేంద్రానికి చెందిన యువ న్యాయవాది, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిర్ర దిలీప్ తనవంతు సహాయంగా బెంచీలను అందజేసి సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అందజేసిన బెంచీలను గ్రామ సర్పంచ్ నల్ల నీరజసతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రి సిబ్బందికి అందించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వృద్ధులు, దివ్యాంగులు వైద్య సేవల కోసం వేచి ఉండే సమయంలో కూర్చునేందుకు ఈ బెంచీలు ఉపయోగపడతాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి చిర్ర దిలీప్ తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో చిన్నపాటి సహాయం అందించడం కూడా సామాజిక బాధ్యతలో భాగమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపల్లి గంగన్న, వార్డు సభ్యుడు చెవుల మద్ది మల్లేశం, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జేరిపోతుల నరేష్, ఉపాధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, స్టాఫ్ నర్సులు జ్యోతి, రాణి, గంగాభవాని, ఫార్మసిస్ట్ లత, జూనియర్ అసిస్టెంట్ రమేష్, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక సంస్థల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్ వార్షిక పనితీరుపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఎన్‌టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ వంటి కీలక పారిశ్రామిక సంస్థల భద్రత విషయంలో పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని ఎన్‌టీపీసీ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం ఆయన వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఎన్‌టీపీసీ ఎస్ఐ వెంకట్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలు, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన సీపీ రికార్డుల నిర్వహణపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థంగా అమలు చేయాలని, సిబ్బంది బ్యారక్‌ను శుభ్రంగా ఉంచాలని, రికార్డులను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్ నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం సిబ్బంది వ్యక్తిగత, శాఖాపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌టీపీసీ పెద్ద ప్లాంట్‌తో పాటు ఆర్ఎఫ్‌సీఎల్ వంటి పారిశ్రామిక సంస్థలు, వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన ఇన్‌స్టాలేషన్లు ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నాయని, అందువల్ల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే ప్రజలు, ఉద్యోగులు, ఇతరులతో గౌరవప్రదంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని తెలిపారు. భద్రతకు సంబంధించిన ఏ చిన్న అంశాన్నీ విస్మరించకుండా అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాలని చెప్పారు. సమయపాలన, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని, సిబ్బంది తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాలని సూచించారు. స్టేషన్ పరిధిలో నమోదవుతున్న ప్రధాన నేరాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తు స్థితి, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలు, విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ తదితర అంశాలపై ఎస్ఐతో సమీక్షించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని అన్ని విభాగాల పనితీరును పరిశీలించినట్లు సీపీ వెల్లడించారు. రిసెప్షన్ కేంద్రం, పెట్రోల్ వాహనాల నిర్వహణ, కేసుల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవలను సమగ్రంగా సమీక్షించినట్లు తెలిపారు. ప్రాపర్టీ నేరాలను అరికట్టేందుకు రాత్రి గస్తీని ముమ్మరం చేయాలని, ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ పాత నేరస్థులపై నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ప్రధాన రహదారులపై రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన సైన్‌బోర్డులు, రోడ్డు ఇంజనీరింగ్ మార్పులను గుర్తించి సంబంధిత అధికారులతో చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్ పనితీరు మెరుగుపరిచేందుకు కమిషనరేట్ ప్రధాన కార్యాలయం నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలతో మర్యాదగా మెలుగుతూ వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.



థాంగ్ టా జాతీయ పోటీల్లో పాల్గొన్న ఐపీఎస్ విద్యార్థి

విద్యార్థిని అభినందించిన పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

ఢిల్లీలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి థాంగ్ టా పోటీల్లో ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి పాల్గొని ప్రతిభ చాటాడు. 17 సంవత్సరాల బాలుర విభాగంలో పదో తరగతి చదువుతున్న టి. మనోజ్ కార్తి జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ విద్యార్థికి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మనోజ్ కార్తి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

వివిధ విభాగాల పనితీరుపై అధికారులతో సమగ్ర సమీక్ష

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త :

స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని మంగళవారం పోలీస్ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి, వివిధ విభాగాలను పర్యవేక్షించే అధికారులు, సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సమీక్షలో భాగంగా ప్రధానంగా పాస్‌పోర్ట్ వెరిఫికేషన్, ఉద్యోగ (జాబ్) ధ్రువీకరణ, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ల జారీ ప్రక్రియపై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, నిర్దేశిత గడువులోగా నిక్కచ్చిగా వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేసి ధ్రువపత్రాలు జారీ చేయాలని స్పష్టం చేశారు. అలాగే సోషల్ మీడియా విభాగం పనితీరు, ఫీల్డ్ అధికారుల కార్యాచరణపై సమీక్షించి, క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ సమాచార సేకరణను వేగవంతం చేయాలని ఫీల్డ్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

కార్యాలయ సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులపై సత్వరమే స్పందించాలని పలు కీలక సూచనలు జారీ చేశారు.

ఈ తనిఖీ, సమీక్షా సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్ అనిల్, డి.ఎ.వో. విరాజ్ తో పాటు ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలు

రోడ్డు భద్రతా చర్యలపై అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలో రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీతో కలిసి రోడ్డు భద్రతా ప్రమాణాల అమలు, తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి పట్టణంలోని జంక్షన్ల వద్ద ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. రోడ్లపై పశువులను వదిలే వారిపై నిబంధనల ప్రకారం రూ.10 వేల జరిమానా విధించి, వాటిని గోశాలలకు తరలించాలని ఆదేశించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు హెచ్‌కేఆర్ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో అవసరమైన చోట రోడ్డు విస్తరణ చేపట్టాలన్నారు. ఇందుకోసం వీధి వ్యాపారులతో మున్సిపల్ అధికారులు చర్చించి సహకారం తీసుకోవాలని సూచించారు. డివైడర్లను పరిశీలించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అవసరమైన యూటర్న్‌లపై సమీక్షించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రామగుండం నగరంలోని అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని, పట్టణ ప్రాంతాల్లో రోడ్డు స్టిప్స్, రేడియం స్టిక్కరింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అధిక ట్రాఫిక్ ఉండే జంక్షన్ల వద్ద ప్రమాదాల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి పాఠశాల వద్ద స్కూల్ జోన్ బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలను త్వరగా పంపాలని పోలీస్ అధికారులకు సూచించారు. రహదారుల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించాలని, లారీలు, ట్రాక్టర్లు, ఇతర భారీ వాహనాలు, కార్ల ముందు, వెనుక భాగాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, త్రిబుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ ధరించకపోవడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం వంటి వాటిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. ఇవి చట్టవిరుద్ధమైన చర్యలని తెలియజేస్తూ రోడ్డు భద్రతా నిబంధనలపై ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీసీపీ రామ్ రెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ భావ్ సింగ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు ముందుకు వెళ్లాలి

వరి సాగు చేయవద్దు

ఆయిల్ పామ్, కూరగాయలు,పప్పు ధాన్యాలు వేయాలి

గంభీరావుపేట్/ముస్తాబాద్ ప్రభాత వార్త:

గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు నగర్ లోకేతు బచావో అభియాన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగువైపు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం రాజేశ్వర్ రావు నగర్ లో కేతు బచావో అభియాన్ కార్యక్రమములో ఎల్నినో ప్రభావం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఇటీవల ఆయిల్ పామ్ మొక్కలు నాటిన పలువురు రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా

జిల్లాకలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. సూపర్ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రైతులు వరిసాగు చేయవద్దని సూచించారు. వరిసాగు చేస్తే నీరు భారీగా అవసరమని వెల్లడించారు. విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పొడి ఎండ వాతావరణంతో రాను రాను రాను భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని వివరించారు. గంభీరావుపేట మండలంలో గత ఏడాది భూగర్భ జలాలు 5.96 మీటర్ల లోతులో ఉండేవని, ఈ ఏడాది 8.39 మీటర్ల లోతులోకి భూగర్భ జలాలు పడిపోయాయని తెలిపారు. దీంతో గత నెలలో విద్యుత్ వినియోగం 25 శాతం పెరిగిందని వెల్లడించారు. రైతులు మంచి ఆదాయం వచ్చే, నీటిని తక్కువగా వినియోగించే పంటలు సాగు చేయాలని సూచించారు.

తెలంగాణ జలసిరి పనులు

వీబీజీరామ్ జీ కింద జిల్లాలో తెలంగాణ జలసిరి పనులు ముమ్మరంగా సాగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు నిర్మించాలని సూచించారు. రైతులు తమ వ్యవసాయ క్షేత్రాల్లో పామ్ పాండ్ లు నిర్మించుకోవాలని పేర్కొన్నారు. దీంతో భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని, పంటల సాగుకుఉపయోగపడతాయని తెలిపారు. కొందరు రైతులు వాటిలో చేపలు పెంచుతూ ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత సూపర్ ఎల్నినో ప్రభావంతో రైతులు నువ్వులు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లావ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పిట్ల బాబు తదితరులు పాల్గొన్నారు.

మోరపెల్లి వద్ద రోడ్డు ప్రమాదం

ప్రయాణికులకు తపిన ముప్పు



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:
జగిత్యాల మండలం రూరల్ మోరపెల్లి గ్రామ సమీపంలో ఒక కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణి స్తున్న ప్రయాణి కులందరూ ఎలాంటి గాయాలు లేకుండా సురక్షి తంగా బయట పడటంతో ప్రమాద తీవ్రత తప్పింది. ప్రమాదాన్ని చూసిన స్థానికులు, సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ప్రయాణికులు క్షేమంగా ఉండటంతో ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఈ ప్రమాదానికి గల పూర్తి వివరాలు, కారణాలు తెలియాల్సి ఉంది.

ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కావలసిన

అమీనాబాద్ మజీదు కమిటీ నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా అమీనాబాద్ మజీద్ కమిటి నూతన కార్యవర్గ సభ్యులు కలిశారు జగిత్యాల పట్టణంలోని అమీనాబాద్ మజీద్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ సదర్ ఎండీ అబ్దుల్లా, ఉపాధ్యక్షులు షేక్ ఇర్ఫాన్, నాయకులు ముజ్జు రెహమాన్, మసూద్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్ వద్ద వంతెన పనులను

పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల – నిజామాబాద్ జాతీయ రహదారిపై జగిత్యాల పట్టణంలోని గాంధీనగర్ వద్ద చేపడుతున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాయికల్ మండలానికి వెళ్తున్న సందర్భంగా గాంధీనగర్ వద్ద జరుగుతున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జగిత్యాల పట్టణానికి తాగునీటిని సరఫరా చేస్తున్న పైప్‌లైన్ దెబ్బతిన్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే పైప్‌లైన్ మరమ్మతు పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ స్వప్న గిరిధర్, సేవాదళ్ సెక్రటరీ ముకేష్ ఖన్నా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హస్నాబాద్‌లో హాకా రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:
రైతులకు తక్కువ ధరలకే నాణ్యమైన ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతోనే హాకా రైతు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. జగిత్యాల అర్బన్ మండలం హస్నాబాద్ సమీపంలోని ఏ ఆర్ గార్డెన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హాకా రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వానాకాలం వరి కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు వెల్లడించారు. ఇందులో భాగంగా బుధవారం చల్గల్ లో ప్యాక్స్ జగిత్యాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో గతంలో అత్యధికంగా మొక్కజొన్న పంటను కొనుగోలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో మారిన వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల సాగు వైపు మొగ్గు చూపాలని, తక్కువ కాలంలో పండే పంటలను ఎంచుకోవాలని కోరారు. సాగు నీటిని, విద్యుత్‌ను ఎంతో పొదుపుగా వినియోగించుకోవాలని రైతులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గజంగి నందయ్య, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, ప్యాక్స్ చైర్మెన్ కొలుగూరి దామోదర్ రావు, మాజీ ఏఎంసి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల ముకుందం, మాజీ జడ్పీటీసీ పెండెం రాములు, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొలిశెట్టి గంగారెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం గౌడ్, సీనియర్ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, ప్యాక్స్ డైరెక్టర్ పురుషోత్తం రావు, ఏఎంసి డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి, కౌన్సిలర్ క్యాదాసు నవీన్, మాజీ ఏఎంసి డైరెక్టర్ పులిశెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దమ్మ మల్లారెడ్డి, మాజీ సర్పంచులు బత్తుల గంగాధర్, దుమాల తిరుపతి, బోనగిరి నారాయణ, మాజీ ఉప సర్పంచ్ నలువాల తిరుపతి, సర్పంచ్ ఆనంద్ రెడ్డి, నాయకులు నలువాల సురేష్, దాసరి సతీష్, మహేష్, కోటగిరి మోహన్, గంగన్న, ఏవో తిరుపతి నాయక్, ఇతర స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

జిల్లా సెర్ప్ అడిషనల్ ప్రాజెక్ట్ అధికారి పి.సునీత



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: గ్రామీణ మహిళలు నైపుణ్యాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా సెర్ప్ అడిషనల్ ప్రాజెక్టు అధికారి పి.సునీత పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని యూబీఐ బ్రాంచ్ ఆధ్వర్యంలో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ లో నిర్వహించిన ఉచిత జ్యూట్ బ్యాగుల తయారీ మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మహిళా సంఘాల సభ్యులకు వివిధ రంగాలలో సుమారు 63 రకాల ఉచిత శిక్షణలు అంద జేస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 11 రకాల శిక్షణలను విజయవంతంగా పూర్తి చేశామని, కోర్సును బట్టి 15 రోజుల నుండి 30 రోజుల వరకు ఈ శిక్షణ కాలం ఉంటుందని వివరించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువీకరణ పత్రాలతో పాటు, ఆర్థికంగా స్థిరపడేందుకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించడం జరుగుతుందని వెల్లడించారు. మహిళా సంఘాల సభ్యులు, వారి కుటుంబ సభ్యులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. జ్యూట్ బ్యాగుల తయారీని ఉపాధిగా మలుచుకోవడం ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సెర్ప్, ఆర్సెట్ ద్వారా అందించే శిక్షణలు, వాటి ప్రయోజనాలను వివరించే గోడపత్రికను ఆమె ఆవిష్కరించారు. జిల్లా డీపీఎం రమేష్, డైరెక్టర్ బాబు, ఏపీఎం గంగాధర్, సిబ్బంది శ్రీధర్, అలాగే శిక్షణలో పాల్గొన్న ముప్పై మంది మహిళలు పాల్గొన్నారు.

బీసీ మహిళకు సముచిత గుర్తింపు

ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్..



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నియామకంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డీసీసీ జిల్లా అధ్యక్షుడు గాజంగి నందయ్య ప్రత్యేక చొరవ తీసుకున్నారు. బీసీ మహిళకు జిల్లా స్థాయిలో కీలక పదవి కల్పించాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ప్రత్యేకంగా కోరడంతో పాటు, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి నియామకానికి సహకరించారు. ఈ ప్రక్రియలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య కూడా తన వంతు కృషి చేశారు. ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష రాలిగా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని వ్యక్తిగత హోదాగా కాకుండా బాధ్యతగా భావించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. జిల్లాలోని మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకొచ్చి, మహిళల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మహిళలను కాంగ్రెస్ పార్టీలో భాగస్వాములను చేస్తూ, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్యలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాజీ మంత్రి రాజేశం గౌడ్ ను పరామర్శించిన

రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పురుషోత్తం రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్‌ను పరామర్శించిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ముద్దసాని పురుషోత్తం రెడ్డి
హైదరాబాద్: మాజీ సీనియర్ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్ ని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, మాజీ మంత్రి ముద్దసాని దామోదర్ రెడ్డి సోదరులు ముద్దసాని పురుషోత్తం రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. గతంలో ఎడమ మోకాలికి మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న రాజేశం గౌడ్, ఇటీవల కుడి మోకాలికి కూడా శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకుంటూ కోలుకుంటున్నారు. ఈ సందర్భంగా ముద్దసాని పురుషోత్తం రెడ్డి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాజేశం గౌడ్ ముద్దసాని పురుషోత్తం రెడ్డి గతంలో నల్గొండ, మహబూబ్‌నగర్ జిల్లాల కలెక్టర్‌గా, (వి టి డి ఎ) వేములవాడ టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా. అందించిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనను ఆప్యాయంగా పలకరించారు. తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడానికి వచ్చి పరామర్శించినందుకు ముద్దసాని పురుషోత్తం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

వెంకన్న ఆలయం లో.....వైభవంగా ఆకాశ దీపోత్సవం

గోవింద నామస్మరణతో మారుమోగిన ఆలయం

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలంలోని సుందరగిరి గ్రామంలో కొలువై ఉన్న, ప్రసిద్ధిగాంచిన భక్తులచే పూజలందుకుంటున్న సుందరగిరి శ్రీ కోరమీసాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ఆకాశ దీపోత్సవం వైభవంగా జరిగింది.కార్తీక మాసం ప్రారంభం నుంచి ముగిసే వరకు ఆలయాల్లోనూ, ఇళ్ల వద్ద కూడా ఆకాశ దీపం వెలిగిస్తారు.ఆకాశ దీపోత్సవం నవంబర్ 10 నుంచి, డిసెంబర్ 8వ తేది వరకు నెల రోజుల పాటు జరుగుతుంది. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి 24 నవంబర్ నాడు అత్యంత వైభవంగా దీపోత్సవం నిర్వహిస్తారు.కార్తీక మాసం, పుణ్య మాసం, దీపాల మాసం ఈ పుణ్య మాసం రాగానే సుందరగిరి గ్రామమంతా ఒక్కసారిగా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. ఆలయం దీపకాంతులతో దేదీప్యమానంగా వెలిగిపోయి, చూసే వారికి కనుల పండుగగా నిలిచింది.ఈ సందర్భంగా అర్చకులు శేషం నవీన్ కుమార్ ఆచార్యులు మాట్లాడుతూకార్తీక మాస విశిష్టతను, ఆకాశ దీపం వెనుక ఉన్న పరమార్థాన్ని భక్తులకు వివరించారు.కార్తీక మాసం శివుడికి, విష్ణువుకు ఇద్దరికీ అత్యంత ప్రీతికరమైన మాసం. ఈ మాసంలో వెలిగించే ప్రతి దీపం కోటి దీపాలతో సమానం. ఆకాశ దీపం అంటే ఎత్తైన ప్రదేశంలో, ఆలయ గోపురంపై, తులసి కోట వద్ద వెలిగించే దీపం. ఆ దీపం కాంతి పితృదేవతలకు, దేవతలకు మార్గం చూపుతుందని పురాణాలు చెబుతున్నాయన్నారు.ఆలయంలో ధ్వజస్తంభం



ముందు దీపస్తంభం ఉంటుంది. ధ్వజస్తంభం అంటే స్వామివారి పతాకం ఎగురవేసే కొడిమరం దీపస్తంభం అంటే ఆ ధ్వజస్తంభం ముందు దీపం పెట్టడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పవిత్ర స్తంభం.భగవంతుని కరుణ, దయ అందరిపై ప్రసరించాలని, మనుషులే కాదు మూగజీవాలు, దారి తప్పిన బాటసారులు కూడా ఆ వెలుగులో దారి కనుక్కోవాలని ఆ దీపస్తంభంపై దీపం వెలిగిస్తారు. ఆ దీపం వెలుగు నాలుగు దిక్కులకు వ్యాపించి గ్రామానికి రక్షణ కవచంలా నిలుస్తుందని, గ్రామంలో రోగాలు, అరిష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం.అనంతరం భక్తులందరూ సామూహికంగా కార్తీక దీపాలను వెలిగించి, ఆకాశ దీపాన్ని దర్శించుకుని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, సుందరగిరి కోరమీసాల వేంకటరమణ గోవిందా అంటూ నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారుమోగిపోయింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ శిరీష, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, మాధవిరెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, బొల్ల బత్తిని వరలక్ష్మి మ్మ, కొలిపాక రాజవ్వ, రాజమ్మ, బెజగం వీరేశం సరిత వేదశ్రీ, మాడిశెట్టి స్వరాజలక్ష్మి మ్మ, జ్యోతి, శ్వేత,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ప్రభాత వార్త కోనరావుపేట

రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ, రైతును రాజుగా చూడాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రైతులకు సాగునీరు, నాణ్యమైన విద్యుత్, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందించడంతో పాటు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.మంగళవారం కోనరావుపేట మండలం నుద్దాల గ్రామంలో నూతనంగా నిర్మించిన వ్యవసాయ గోదామును రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. బుధవారం కోనరావుపేట మండలంలో రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు పిలుపునిచ్చారు.గతంలో రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర లభించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు కనీస మద్దతు ధరతో పాటు అవసరమైన సందర్భాల్లో బోనస్ అందిస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తే రైతులు అక్కడ విక్రయించుకోవచ్చని, లేనిపక్షంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని భరోసా ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సన్నధాన్యానికి రూ.500 బోనస్ వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ నిపుణుల సూచనల మేరకు అధిక దిగుబడులు, మార్కెట్‌లో మంచి ధర లభించే ఏడు రకాల సన్న వడ్ల సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ఆది శ్రీనివాస్ తెలిపారు. సన్నధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందించే నిర్ణయం రైతులకు ఎంతో ప్రయోజనకరంగా మారిందన్నారు. కనీస మద్దతు ధరతో పాటు బోనస్ అందించడం ద్వారా రైతులకు మరింత ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందే అవకాశం ఉంటుందని వివరించారు.రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 19 సబ్‌స్టేషన్లువేములవాడనియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న లోవోల్టేజీ సమస్యలను పరిష్కరించి వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 19 నూతన సబ్‌స్టేషన్లను మంజూరు చేయించామని తెలిపారు. 33/11 కేవీ, 132/33 కేవీ విద్యుత్ సదుపాయాలను మెరుగుపరుస్తూ వ్యవసాయ మోటార్లకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేలా చర్యలుతీసుకుంటున్నామని వెల్లడించారు.రైతులకు రూ.20,650 కోట్ల రుణమాఫీకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేసిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25.25 లక్షల రైతు కుటుంబాలకు రూ.20,650 కోట్ల మేర ఏకకాలంలో రుణమాఫీ చేసి ఆర్థిక భారం తగ్గించామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన అప్పులు, వడ్డీ భారాలు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన



హామీనినిలబెట్టుకున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గిందిఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి ప్రాజెక్టుల్లోకి గత ఏడాదితో పోలిస్తే తక్కువ నీరు చేరిందని ఆది శ్రీనివాస్ వివరించారు..అవసరమైన సందర్భాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు ప్రతి జిల్లా కలెక్టర్ వద్ద రూ.కోటి చొప్పున నిధులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రాబోయే జనవరి నుంచి ఏప్రిల్, మే నెలల వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించడంతో పాటు నీటి వనరుల అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందన్నారు గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లుప్రజా ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగా ఐదు గ్యారంటీలను అమలు చేస్తూ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తోందని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద అర్హులైన పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నామని, మొదటి విడతలో వేములవాడ నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు చేశామని చెప్పారు. మరో 2,000 ఇళ్లను మంజూరు చేసే దిశగాచర్యలుకొనసాగుతున్నాయని వెల్లడించారు. భవిష్యత్తులోనూ అర్హులైన పేదలందరికీ ఇళ్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.చివరగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నూతన పాలకవర్గ సభ్యులు ప్రత్యేక చొరవ చూపాలని ఆది శ్రీనివాస్ సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, రైతులకు అండగా నిలుస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రైతు సంక్షేమం, సాగునీటి వసతులు, విద్యుత్ సరఫరా, విద్య, గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు బొమ్మాన భాస్కర్ రావు, చేపూరి గంగాధర్,మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, మండల అధ్యక్షులు మానుక సత్యం, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ ఫిరోజ్ పాషా, గొట్టే రుక్మిణి, ఏఎంసీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ నరసయ్య యాదవ్,తహసీల్దార్ వరలక్ష్మి మ్మ, సర్పంచులు అప్పల నాగభూషణం ,లక్ష్మారెడ్డి, కాశీరాం,దీపిక, నాగభూషణం, ఉపసర్పంచ్ రామోజీ సాయి, కొలనూర్ సింగిల్ విండో డైరెక్టర్లు వీరబోయిన తిరుపతి యాదవ్, ఉప్పుల గంగయ్య, సుంకరి రెడ్డి, జాగిడి బాపురెడ్డి,చిద్రవేణి సరిత, నిరటి సంజీవ్,నుగురి గణేష్ , ఐదారి శ్రీనివాస్, కార్తీక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీఎం సభకు భారీగా జన సమీకరణ

సభా ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త



:ఈ నెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సిద్దిపేట పర్యటన నేపథ్యంలో నిర్వహించనున్న బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నాయకులు పిలుపునిచ్చారు. సభా ఏర్పాట్లను రాష్ట్ర మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ చీఫ్ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు. సభా ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్లపై అధికారులతో సమీక్షి ంచారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ సిద్దిపేట బహిరంగ సభ వేదికగా అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే ఇందిరా భీమా పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. కొత్త పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, బ్రేక్‌ఫాస్ట్ వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో మంచి స్పందన లభిస్తోందన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నవంబర్ 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా సిద్దిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఖిఇంటింటా ఇందిరా కుటుంబంఖి పథకంతో పాటు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు అనుగుణంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు బోనస్, రుణమాఫీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు సిద్దిపేటకు సమీపంలోని దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్, సిరిసిల్ల, మానకొండూరు నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలను తరలించేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. సభకు భారీగా జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

డిసెంబర్ 15 నుంచి ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె..

ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేత

చందుర్తి : ప్రభాతవార్త



ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల కనీస వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 15 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ప్రకటించింది. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా సీఐటీయూ కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో చందుర్తి ఆశా కార్యకర్తలు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం అమలు చేయాలని, ఆశా వర్కర్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గాయత్రి, జమున, లత, మమత, లక్ష్మి మ్మ, అరుణ, జ్యోతి, రత్నమాల, హేమలత, ఉమ, రేఖ తదితరులు పాల్గొన్నారు.